# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 26 జూలై 2024 | సంపుటి: 17 | సంచిక: 83 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆషాడ మాసము , దక్షణాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:02 AM , సూర్యాస్తమయం : 06:49 PM. దిన ఆనందాది యోగము : ధ్వజ యోగము, ఫలితము: కార్యజయం , స్త్రీ సౌఖ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com



WANTED



గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528


## 33రకాల వరి పంటలకు
# బోనస్
### సన్నాలను పండించేలా ప్రోత్సాహకాలు

- క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లింపు
- వ్యవసాయ రంగానికి రూ.72,659 కోట్లు
- హార్టికల్చర్‌కు రూ.737 కోట్లు
- పశుసంవర్ధక రంగానికి రూ.1980 కోట్లు
- బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీలకు పెద్దపీట
- ఉచితబస్సు, గ్యాస్, విద్యుత్ పథకాలకు నిధులు
- మహాలక్ష్మి పథకంతో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు
- ఆర్టీసి ఉచిత బస్సుకు రూ.200 కోట్లు
- గ్యాస్ సిలిండర్ల కోసం రూ.723 కోట్లు
- భూమిలేని కూలీలకు ఏటా 12 వేల సాయం
- తలసరి ఆదాయంలో మనమే మిన్న
- జాతీయ సగటు కంటే రాష్ట్ర సగటు ఎక్కువ

హైదరాబాద్,జూలై25: తెలంగాణలో వరిసాగు విస్తృతంగా జరుగుతున్నదని, కానీ పండిన పంటలకు సరైన గిట్టుబాటు ధరరాక, పెట్టిన పెట్టుబడి కూడా మిగలక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. 33 రకాల వరి పంటలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. 'తెలంగాణలో వరి సాగు చాలా విస్తృతంగా జరుగుతున్నది. పండిన పంటకు సరైన ధర రాక, పెట్టుబడి కూడా దక్కక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో సన్న రకం వరి ధాన్యాల సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం 33 రకాల వరి ధాన్యాలను గుర్తించి, వాటిని పండించిన రైతుకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించాలని నిర్ణయించింది. దీనివల్ల

మిగతా 2లో..

## అసెంబ్లీ 27కు వాయిదా
### ఉదయం బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

హైదరాబాద్,జూలై25: బడ్జెట్ సమర్పణ అనంతరం తెలంగాణ అసెంబ్లీ వనివారానికి వాయిదా పడింది. 27కు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు సభ తిరిగి ప్రారంభం కానుంది. ఉదయం కేబినేట్ సమావేశమై

మిగతా 12లో..

## వ్యవసాయ రంగానికి
# పెద్దపీట

### అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి

### వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ కేటాయింపులు

- గత ప్రభుత్వ విధ్వంసం నుంచి విజయతీరాలకు
- ఆర్థికలోటు నుంచి కోలుకునే దిశగా అడుగులు
- ఆర్థికలోటు అంచనా రూ.49,255.41 కోట్లు
- ప్రాథమిక లోటు అంచనా రూ.31,525.63 కోట్లు
- రెవెన్యూ మిగులు అంచనా రూ.297.42 కోట్లు

### వ్యవసాయానికి రూ.72,659 కోట్లు

మిగతా 2లో..

- ఉద్యానశాఖకు రూ.737కోట్లు
- పశుసంవర్ధశాఖకు రూ.1,980కోట్లు
- రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి రూ. 723కోట్లు
- గృహజ్యోతికి రూ.2,418కోట్లు
- ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.3836కోట్లు
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖకు రూ.29,816 కోట్లు
- రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు రూ.1,525 కోట్లు
- స్త్రీ, శిశు సంక్షేమానికి రూ. 2,736 కోట్లు
- ఎస్సీ సంక్షేమం రూ.33,124కోట్లు
- ఎస్టీ సంక్షేమం రూ.17,056కోట్లు
- మైనార్టీ సంక్షేమం రూ.3,003కోట్లు
- బీసీ సంక్షేమం రూ.9,200 కోట్లు
- వైద్య, ఆరోగ్యం రూ. 11,468 కోట్లు
- ట్రాన్స్‌కో, డిస్కంలకు రూ.16,410 కోట్లు
- అడవులు, పర్యావరణం రూ.1,064 కోట్లు
- పరిశ్రమల శాఖకు రూ. 2,762 కోట్లు
- ఐటీ శాఖకు రూ.774 కోట్లు
- నీటిపారుదల రంగానికి రూ.22,301 కోట్లు
- విద్యకు రూ.21,292 కోట్లు
- హోంశాఖకు రూ.9,564కోట్లు
- రోడ్లు, భవనాల శాఖకు రూ.5,790 కోట్లు

హైదరాబాద్,జూలై25: అభివృద్ధి, సంక్షేమ రంగాలను పరుగు పెట్టించేలా..వ్యవసాయాన్ని గాడిలో పెట్టించేలా...అనేక రంగాలను భ్రష్టు పట్టించి, అప్పులు చేసిన తెలంగాణను తలెత్తుకునేలా చేసేలా...కాంగ్రెస్ ప్రభుత్వం తన తొలి వార్షిక బడ్జెట్‌ను గురువారం అసెంబ్లీకి సమర్పించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లో దివాళా తీయించిన క్రమంలో మళ్లీ పట్టాలకు ఎక్కించేలా ప్రభుత్వం పూనుకుందని చెబుతూ ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశ పెట్టారు. మండలిలో మంత్రి శ్రీదర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఎన్నికలు ముగిసి, కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత.. కేటాయింపులు ఏవీ లేకపోయిన సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆరుగ్యారెంటీల అమలు, ఇచ్చిన హామీలు పూర్తి చేయడం, అన్నిరంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రకటిస్తూ..డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో పూర్తిస్థాయి పద్దును ప్రవేశపెట్టారు.



## విశ్వనగరంగా హైదరాబాద్‌ను
# తీర్చిదిద్దుతాం

- మరింత ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి కృషి
- పలు మార్గాల్లో మెట్రో విస్తరణకు నిధులు
- మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధితో మార్పు
- గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం
- డ్రగ్స్ నియంత్రణకు కఠినచర్యలు

### హోంశాఖకు బడ్జెట్‌లో రూ.9,564కోట్లు కేటాయింపు

హైదరాబాద్,జూలై25: విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చారిత్రాత్మక నగరం హైదరాబాద్‌ను మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్ ను గురువారం ఆయన అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి భారీగా రూ.10వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూ.1500 కోట్లు, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు రూ.1,525 కోట్లు, పాతబస్తీ మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, మెట్రో వాటర్ వర్క్స్ రూ.3,385 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. హైదరాబాద్‌లో ఉద్యోగ, ఉపాధి పొందుతున్నవారికి కార్యాలయాలకు దగ్గరగా, శాటిలైట్

మిగతా 2లో..

## సుప్రీం ఆదేశాలతో నీట్ తుది ఫలితాల వెల్లడి

- 61నుంచి 17కు తగ్గిన టాప్‌ర్యాంకర్ల సంఖ్య
- వెబ్‌సైట్‌లో ఫలితాలను విడుదలచేసిన ఎన్‌టిఎ

న్యూఢిల్లీ,జూలై25: నీట్ యూజీ 2024 పరీక్ష వివాదం వేళ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఫిజిక్స్ విభాగంలోని ఓ ప్రశ్నకు ఒకటే సమాధానం ఉంటుందని నిపుణుల కమిటీ తేల్చడంతో దాని ఆధారంగా ఫలితాలను సవరించాలని ఆదేశించింది.

మిగతా 12లో..





మిగతా 12లో..

## కాంగ్రెస్ ప్రభుత్వానికి
# నిర్దిష్ట విధానంలేదు

- బడ్జెట్‌లో అన్నిరంగాలను విస్మరించారు
- వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీపాలసీలపై అస్పష్టత
- మీడియా పాయింట్ వద్ద కేసీఆర్ విమర్శలు
- ఓటమి తరువాత తొలిసారి అసెంబ్లీకి హాజరు

హైదరాబాద్,జూలై25: తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై నిర్దిష్టమైన విధానం లేదని భారాస అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన తొలిసారి అసెంబ్లీకి హాజరయ్యారు. కెసిఆర్ ఎప్పుడు వస్తారా అని ఎదురుచూస్తున్న వారి ఉత్కంఠకు తెరదించుతూ సమావేశాలకు వచ్చారు. బడ్జెట్ ప్రసంగం తరవాత అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన

## విభజన హామీలు నెరవేర్చండి

### ప్రధాని మోడీకి కాంగ్రెస్ ఎంపి లేఖ

న్యూఢిల్లీ,జూలై25: విభజన హామీలను నెరవేర్చాలని ప్రధాని మోదీకి తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు గురువారం లేఖ రాశారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగింది. విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు. పునర్విభజన చట్టం ప్రకారం.. ఐటీఐఆర్,

మిగతా 12లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై హైకోర్టులో విచారణ

### మహేశ్వర్ రెడ్డి ఫిర్యాదును స్పీకర్ స్వీకరించాలని ఆదేశం

హైదరాబాద్,జూలై25: ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపు అంశంపై తెలంగాణ హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. భారాస నుంచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై చర్యలు తీసుకో వాలంటూ చేసిన ఫిర్యాదును స్పీకర్ తీసుకోలేదని భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. స్పీకర్ తన ఫిర్యాదును స్వీకరించేలా ఆదేశించాలని కోర్టును కోరారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను తీసుకోవాలని, పిటిషనర్‌కు ధ్రువీకరణ రశీదు ఇవ్వాలని స్పీకర్ కార్యాలయాన్ని హైకోర్టు ఆదేశించింది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు,

మిగతా 12లో..

## ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్
# కాళేశ్వరం

- చిన్న ఘటనను భూతద్దంలో చూపి చిన్నచూపు
- పంపింగ్ చేసి వెంటనే ప్రాజెక్టులను నింపాలి

### కాళేశ్వరం చేరుకున్న బిఆర్ఎస్ బృందం
### ప్రభుత్వ తీరును ఎండగడతామన్న కేటీఆర్

కరీంనగర్,జూలై25: ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మేడిగడ్డలో జరిగిన చిన్న సంఘటనను భూతద్దంలో కాంగ్రెస్ నేతలు చూపుతు న్నారని విమర్శించారు. కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నా డ్యాంల పరిశీలన చేస్తున్నామని వివరించారు. రైతులు ఆందోళన చెందితే ఇంకా ఎందుకు పంపింగ్ చేయడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కన్నెపల్లి వద్ద పంపులు ఆన్ చేస్తే అన్ని ప్రాజెక్టులు నీటితో నింపవచ్చని అన్నారు. మేడిగడ్డ కొట్టుకు పోతుందని చేసిన ప్రచారం వట్టిదేనని తేల్చిచెప్పారు. శాసనసభ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు.



## మెగా రక్తదాన శిబిరం

బెల్లంపల్లి,జూలై 25(ప్రజా జ్యోతి)

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో 27 జులై 2024 శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు బెల్లంపల్లి పట్టణంలోని తాపీ సంఘ భవనం లో




తలసేమియా సికిల్ సెల్ వ్యాధి గ్రస్తుల సహాయార్థం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక ప్రాణాన్ని కాపాడవచ్చని రక్తదానం చేయడం ఆరోగ్యానికి మంచిదని రక్తదానం పై అపోహలు వీడి 18 సంవత్సరాలు పై బడిన ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

దండేపల్లి, ప్రజా జ్యోతి :

మండలంని నర్సాపూర్ గ్రామానికి చెందిన దప్పు శాంత కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ దండేపల్లి ఆధ్వర్యంలో గురువారం రోజున అంకం మల్ల శోభన,



సురేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు బియ్యం శాంతకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చెన్నవెని భాను ప్రసాద్,ప్రధాన కార్యదర్శిలు ఆకుల నవీన లక్ష్మణ్,అల్లంల కుమారస్వామి యాదవ్, ఉపాధ్యక్షురాలు అంకమల్ల శోభన,కోశాధికారి పసుపును సాయిరాం,కార్యదర్శులు నాగుల శ్రీమన్నారాయణ,సంగెమ్ సుజాత,గొల్ల రాజమల్లు,గడి కొప్పుల వినోద్, మంతెన నవీన్ సభ్యులు పాల్గొన్నారు

## వృక్షారోపన్ అభియాన్ లో భాగస్వామ్యం కావాలి

మందమర్రి , జూలై 25 ( ప్రజాజ్యోతి ) :

వృక్షారోపన్ అభియాన్ యజ్ఞంలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ పిలుపునిచ్చారు. ఏరియాలోని కే.కే ఓసి రాళ్ల వాగు లీజ్ హెూల్డ్ వద్ద మూడు హెక్టార్ల స్థలంలో ఏ.మనోహర్ అధ్యక్షతన గురువారం ఉదయం 300 మొక్కలను నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మనోహర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా మొక్కల సంరక్షణ కూడా ప్రతిఒక్కరు బాధ్యతగా తీసుకున్నప్పుడే మొక్కలు వృక్షాలు అయి పర్యావరణ సమతుల్యానికి దోహదపడతాయని రాబోవు భవిష్యత్తు తరాల వారికి మంచి పర్యావరణాన్ని అందించిన వారమవుతామని



అన్నారు. బొగ్గు మంత్రిత్వశాఖ కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి నేడు బీ.సీ.సీ.ఎల్ ధన్ బాద్ ఝార□ండ్ రాష్ట్రంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. సింగరేణి కాలరీస్ యాజమాన్యం కాలానుగుణంగా కొన్ని కోట్ల మొక్కలు నాటడం, పెంచడం, పంచడం లాంటి మహా యజ్ఞం చేస్తూ వస్తుందని స్పష్టం చేశారు. సింగరేణి ప్రభావిత ప్రాంతంలోని ప్రజలకు మొక్కలను పంచి పర్యావరణానికి దోహదం చేసే చర్యలు ఎప్పటికప్పుడు చేపడుతున్నామని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా స్వీకరించి తమ తమ ప్రాంతాలలో మొక్కలు పెంచి వాటిని వృక్షాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.హరికృష్ణ (ఆర్డిఓ) బెల్లంపల్లి, ఎం.విజయ్ కుమార్ (ఎఫ్.డి.ఓ) బెల్లంపల్లి, ఏ.సుభాష్ (ఎఫ్.ఆర్.ఓ) బెల్లంపల్లి, వి.ప్రవీణ్ కుమార్ కాసిపేట ఎస్సై, ఎస్.ఓ.టు. జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు ఆంజనేయులు, అధికారుల సంఘం అధ్యక్షులు రమేష్, ఏరియా సేఫ్టీ అధికారి రవీందర్, ఏరియా సర్వే ఆఫీసర్ ఉజ్వల్ బందోపాధ్యాయ, ఏ.జీ.ఎం ఈ అండ్ ఎం నాగరాజు, డీ.జీ.ఎం ఐఈడి రాజన్న, కేకే ఓ సి ప్రాజెక్టు ఆఫీసర్ రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఎన్విరాన్మెంటల్ అధికారి ప్రభాకర్, ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ రవి ఇతర సీనియర్ అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసిన వ్యక్తిపై కేసు

### ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

### కన్నేపల్లి ఎస్సై గంగారాం

బెల్లంపల్లి,జూలై 25(ప్రజా జ్యోతి):

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే రెండు గ్రూపుల మధ్య గొడవలు జరిగే విధంగా రెచ్చగొడుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కన్నేపల్లి ఎస్సై గంగారాం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలం జనకాపూర్ గ్రామానికి చెందిన నర్సింగరావు తన అనుచరులతో కలిసి పేదల భూములు కబ్జా చేసి డబ్బులు తీసుకొని సెటిల్మెంట్ చేస్తున్నాడు అని తప్పుడు ఆరోపణలు చేస్తున్న సోముపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. ఎవరైనా సోషల్ మీడియాలో అసత్య ఆరోపాలను చేస్తే తగు చర్యలు తీసుకొని కేసు నమోదు చేశామని హెచ్చరిక చేస్తున్నామని తెలిపారు.



# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు

బెల్లంపల్లి,జూలై 25(ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని అందుకు నిదర్శనం తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు 8 లక్షల కోట్లకు పైగా వివిధ పథకాలకు నిధులు మంజూరు చేసిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం వివక్ష చూపుతుందని అనడం సరైనది కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 32,414 కోట్లు,వ్యవసాయ రంగ ఆధునీకరణ మరియు అభివృద్ధి కోసం1,345 కోట్లు, పన్నుల్లో వాటా కింద 1,96,420 కోట్లు,సమగ్ర శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు, మహిళలు గర్భిణీలు చిన్నారుల కోసం అంగన్వాడి సౌకర్యాల పెంపు కోసం 9,172 కోట్లు, గిరిజన విశ్వవిద్యాలయం కోసం 980 కోట్లు, కంపా పథకానికి 4,018 కోట్లు, పెన్షన్ల కోసం 2078 కోట్లు, 14వ ఆర్థిక సంఘం నిధుల కింద 8769 కోట్లు,15వ ఆర్థిక సంఘం నిధుల కింద 10,882 కోట్లు, ప్రధానమంత్రి ఆవాస యోజన కింద 9597 కోట్లు, స్మార్ట్ సిటీ యోజన కింద 500 కోట్లు,అమృత్ పథకానికి 3856 కోట్లు, రామగుండం ఎన్టిపిసి కోసం 10,997 కోట్లు,విద్యుత్ రంగ బలోపేతం కోసం 786 కోట్లు, సాగునీటి ప్రాజెక్ట్ ల నిర్మాణం కోసం 2438 కోట్లు, జాతీయ రహదారుల ఏర్పాటు విస్తరణ కోసం 1,58,000 కోట్లు, రైల్వే అభివృద్ధి కార్యక్రమాల కోసం 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 3672 కోట్లు, జల్ జీవన్ మిషన్ కింద 1588 కోట్లు, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద 10,086 కోట్లు, రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యం సేకరించడం కోసం 1,86,640 కోట్లు, రైతులకు ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు, రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్దరణ కోసం 6338 కోట్లు, వరంగల్ ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ ద్వారా వెల్ నెస్ సెంటర్ల ఏర్పాటు కోసం 902 కోట్లు,జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ ల కోసం 1800 కోట్లు,స్వచ్ఛభారత్ అభియాన్ కోసం 4418 కోట్లు,ప్రధానమంత్రి స్వనిధి యోజన కింద 848 కోట్లు,ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 1425 కోట్లు,రీజనల్ రింగ్ రోడ్డు కోసం 20,000కోట్లు,ప్రధానమంత్రి ముద్ర యోజన కింద 58,471 కోట్లు,విద్యావిభాగంలో వివిధ పథకాల కోసం 12,548 కోట్లు, షెడ్యూల్ కులాలు,తెగల అభివృద్ధి కోసం 3014 కోట్లు,పర్యాటక రంగ అభివృద్ధి కోసం 958 కోట్లు,మైనారిటీ సంక్షేమ పథకాలు అమలు కోసం 1214 కోట్లు ఈ విధంగా తెలంగాణ రాష్ట్రానికి మొత్తం 8,62,488 కోట్లు కేటాయించిందని అన్నారు.కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఏనాడు వివేక్ష చూపించలేదని చూపించదని అన్నారు.తెలంగాణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ఎంపీలు పాటుపడతారని అందుకే బిజెపి ఎంపీలను ప్రజలు గెలిపించారని అన్నారు. బిజెపి ఎంపీలు తెలంగాణ ప్రజల విశ్వాసాలను నమ్మకాలను వమ్ము చేయరని తెలంగాణ అభివృద్ధిలో బిజెపి ఎంపీల పాత్ర క్రియాశీలకంగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేయడమే వీరి నైజం అని అన్నారు.



# డిగ్రీ కళాశాలను సందర్శించిన కేయూ బృందం

### ఈ విద్యా సంవత్సరం నుంచి పీజీ కోర్సుల నిర్వహణ నేపథ్యంలో కార్యక్రమం

బెల్లంపల్లి,జూలై 25(ప్రజా జ్యోతి)

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో పీజీ కోర్సులను ప్రవేశపట్టనున్న నేపథ్యంలో కాకతీయ యూనివర్సిటీ అధికారుల బృందం







కళాశాలను గురువారం సందర్శించింది. వరంగల్ లోని కేయూ సీడీసీ డీన్ ప్రొఫెసర్ రామచంద్రం ఆధ్వర్యంలో పలువురు అధికారుల బృందం ఈ మేరకు గురువారం బెల్లంపల్లి డిగ్రీ కళాశాలకు వచ్చారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ వారిని గౌరవ మర్యాదలతో ఆహ్వానించారు.

**వసతులు.. విద్యావసరాలు..**

బెల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యావసరాలు మరియు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇందుకు తగ్గ వసతులు తదితర అంశాలను ఈ సందర్భంగా కేయూ బృందం పరిశీలించింది. ఈ విద్యా సంవత్సరం నుంచి రెగ్యులర్ ప్రాతిపదికన పీజీ కోర్సులను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఈ ప్రాంత డిగ్రీ పూర్తి చేసిన మరియు చేయబోతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అత్యంత సమర్థవంతమైన ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కళాశాల గొప్ప రీతిలో అభివృద్ధి చెందుతూ ముందడుగు వేస్తోందని కితాబిచ్చారు.

**పీజీ కోర్సుల్ని వినియోగించుకోండి**

బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం మరియు పరిసర ప్రాంతాల డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం నుంచి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభం కానున్న పీజీ కోర్సులను వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు. ఉన్నతమైన పీజీ విద్యను అర్హులైన అధ్యాపకుల ద్వారా బోధింపచేస్తామని తెలిపారు. కాగా, ఈ సందర్భంగా కేయూ బృందంతోపాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇది అప్పుల బడ్జెట్..

### ఇది బడాయి బడ్జెట్.. ఇది గొప్పల బడ్జెట్

### రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బీజేపీ శాసనసభాపక్షనేత, ఏలేటి మహేశ్వరెడ్డి

నిర్మల్ జులై 25 ( ప్రజా జ్యోతి ):

అరకొరగా ప్రణాళిక వ్యయం – కేవలం రూ.33 వేల కోట్లు . ఇక అభివృద్ధి ఎలా సాధ్యం . ఇక అభివృద్ధి ఎలా సాధ్యం . ప్రగతి పట్టని, లక్ష్యం లేని బడ్జెట్ . సరైన దిశా నిర్దేశం లేని బడ్జెట్ ... హామీల అమలుపై చిత్తశుద్ధి లేని బడ్జెట్ . రాష్ట్రాన్ని దివాళా తీయించే బడ్జెట్.

బడ్జెట్ నిండా అప్పులే కనిపించాయి . రాష్ట్ర అప్పులను మరింత పెంచే బడ్జెట్ ఇది. అభివృద్ధి మచ్చుకైనా కానరాలేదు. బడ్జెట్ ప్రసంగాలు విజనరీగా



ఉండాలి. కానీ రాజకీయ ప్రసంగానికే బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ దివాళాకోరుతనానికి నిదర్శనం. ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు ఇస్తున్నట్టు, అదే కాంగ్రెస్ సాధించిన పెద్ద ఘనత అన్నట్టుగా బడ్జెటులో చెప్పుకోవడం విడ్డూరం. బడ్జెట్ లో రూ.62 వేల కోట్ల అప్పులు చేస్తున్నట్టు గొప్పగా చెప్పుకున్నారు. ఇంత భారీగా అప్పు చేస్తున్న ప్రభుత్వం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నది కేవలం రూ.33 వేల కోట్లే. మరి దీన్ని అప్పుల బడ్జెటు అనకుండా అభివృద్ధి బడ్జెట్ అంటారాబడ్జెటులో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదు. నెలకు నాలుగు వేలు ఇస్తామని కాంగ్రెస్ యూత్ డిక్లరేషనులో ప్రకటించింది. మరి ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు ఈ ఏడాది జనవరి నుంచి భృతి ఇవ్వాల్సి ఉండే. తెలంగాణలో సుమారు 35 లక్షల మంది నిరుద్యోగులు ఉంటారని అంచనా. వారికి నెలకు నాలుగు వేల చొప్పున నెలకు 14 వందల కోట్లు అవసరం. మరి ఆ నిధులేవీ బడ్జెటులో పెట్టలేదు. అంటే ఈ పథకాన్ని కాంగ్రెస్ ఎత్తేసినట్టేనా ... జనవరి నెల నుంచి నిరుద్యోగులకు ఇవ్వాల్సిన ఈ ఏడు నెలల బాకీలు కూడా చెల్లించాలి. అంటే నిరుద్యోగ భృతికి సుమారు రూ.10 వేల కోట్లు ఈ బడ్జెటులో కేటాయించాలి.తెలంగాణలో పేద మహిళల కోసం నెలకు రెండున్నర వేలు ఆర్థిక సహాయం చేయడానికి మహాలక్ష్మీ పథకం కింద ఏటా 14 వేల కోట్లు అవసరమని అంచనా. కర్ణాటకలో గృహలక్ష్మీ స్కీమ్ కోసం 17,500 కోట్లు కేటాయించారు. మరి ఈ మహాలక్ష్మీ పథకానికి నిధులేవీ. బడ్జెటు ప్రసంగంలో ఈ పథకం ఊసే లేదు.చేయూత పథకం కింద నెలకు నాలుగు వేల చొప్పున 44 లక్షల మంది పెన్షనుదారులకు ఏటా 21 వేల 120 కోట్లు కావాలని గణాంకాలు చెబుతున్నాయి. అయితే పంచాయతీ రాజ్ శాఖకు కేటాయించింది రూ.29,816 కోట్లు. ఈ నిధులు ఇటు గ్రామాల అభివృద్ధికి, సామాజిక పెన్షన్లు కలిపి కేటాయించినవి. పెన్షన్ల మొత్తాన్ని పెంచితే, కేటాయించిన నిధులతో గ్రామీణభివృద్ధి సాధ్యపడదు. అంటే ఈ ఏడాది కూడా పెన్షన్ల పెంపు లేనట్టే.సాగునీటి ప్రాజెక్టులకు ఓట్ ఆన్ అకౌంట్ ( అపుడు కేటాయించిన నిధులు రూ. 28 వేల కోట్లు) కంటే ఇపుడు పూర్తి స్థాయి బడ్జెటులో కోత పడింది. ఇపుడు కేటాయించింది రూ.22,301 కోట్లు. ఆరు నెలలకే ప్రభుత్వ ఆలోచనలో మార్పు వచ్చింది. ఇరిగేషన్ కు ప్రాధాన్యత తగ్గింది. మరి అరకొర నిధులు ఇరిగేషన్ కు ఏమాత్రం సరిపోవు. గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఈ ప్రభుత్వమూ చేస్తోంది. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ కోసం చేసిన అప్పులకు చెల్లించాల్సిన కిస్తీలకే ఈ నిధులు సరిపోతాయేమో. 2024–25 బడ్జెట్ అంచనాలు . మొత్తం వ్యయం రూ.2,91,159 కోట్లు ... బడ్జెటులో రాష్ట్ర ఆదాయాన్ని రూ, రెండు లక్షల 21 వేలకు పైగా చూపారు. గత ఏడాది వచ్చిన ఆదాయం రూ. లక్షా 69 వేల కోట్లు మాత్రమే. అంటే రూ.52 వేల కోట్ల అదనపు ఆదాయం ఎలా సాధ్యమో ఆర్థిక మంత్రి చెప్పాలి. ఇది కాకుండా రూ.62 వేల కోట్లు అప్పుగా తెస్తున్నారు. అంటే పెరిగే ఆదాయం, వచ్చే అప్పులు అన్నీ కలిపితే రాష్ట్ర వాస్తవిక బడ్జెట్ రెండు లక్షల 40 వేలకు మించదు. అంటే రూ.50 వేల కోట్ల మేరకు బడ్జెట్లో కోత విధించక తప్పదు. అంటే కేటాయింపులు బారెడు ఖర్చు మూరెడుగా బడ్జెట్ ఉండనుంది. దీన్ని బట్టి ఇది బోగస్ బడ్జెట్, అవాస్తవిక బడ్జెట్, అంకెల గారడి బడ్జెట్ అనక తప్పదని అన్నారు.

## స్వర్ణ ప్రాజెక్టును సందర్శించిన జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఐపీఎస్

నిర్మల్ జులై 25 ( ప్రజా జ్యోతి )

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్వర్ణ ప్రాజెక్ట్ ను జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐ. పి. ఎస్ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. జిల్లాలో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున స్వర్ణ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను మరియు ప్రాజెక్టు దిగువ ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా, పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో ముందస్తుగా గురువారం రోజు జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల, ఐ. పి. ఎస్ స్వర్ణ ప్రాజెక్టు ని సందర్శించి ప్రాజెక్టు అడికారులతో ఎగువ నుండి వచ్చే నీటి ప్రవాహాన్ని మరియు దిగువకు వదిలే నీటి వివరాలు అడిగి తెలుసుకోవటం జరిగినది. రెండు కంటే ఎక్కువ గేట్లు తెరిచినప్పుడు పోలీసులకు మరియు ప్రజలకి ముందస్తు సమాచారం ఇవ్వాలని ప్రాజెక్టు అదికారులకి సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఎదుర్కొని ప్రజలను సురక్షితంగా ఉంచటానికి మేము సిద్ధంగా ఉన్నామని ఎస్పి అన్నారు.



## మత్తుకు బానిసలు కావద్దు- సిఐ శశిధర్ రెడ్డి

మందమర్రి , జూలై 25 ( ప్రజాజ్యోతి ) :

పట్టణంలోని మత్తు పదార్థాల వినియోగదారులను గుర్తించి తల్లిదండ్రుల సమక్షంలో పట్టణ సిఐ శశిధర్ రెడ్డి పోలీస్ స్టేషన్ కేంద్రంగా గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. వ్యసనాలకు అలవాటు పడిన వారికి జిల్లా వైద్యులు ప్రముఖ మానసిక నిపుణుడు సునీల్ సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైద్యుడు సునీల్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారి పట్ల నిర్లక్ష్యం వివక్ష చూపరాదని స్పష్టం చేశారు. వ్యసనపరులకు వారి కుటుంబ సభ్యులకు అధైర్యపడవద్దని మత్తు మానిపించే



సదుపాయాల గురించి స్నేహపూర్వకంగా సలహాలు సూచనలు చేశారు. జిల్లా ఆసుపత్రిలో డి అడిక్షన్ కేంద్రాల్లో వైద్య బృందం సేవలు అందుబాటులో ఉన్నాయి అని వినియోగించుకోవాలని అన్నారు. సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం కమిషనర్ శ్రీనివాసరావు, డిసిపి భాస్కర్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. దేశానికి వెన్నుముక లాంటి యువత గొప్ప లక్ష్యాలతో ముందుకు వెళ్లాల్సిందే పోయి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాన్ని చేతులారా నాశనం చేసుకుంటున్నా తీరు పై ఆవేదన వ్యక్తంచేశారు. పట్టణంలో కొంతమంది యువకులను గుర్తించి యువకుల తల్లిదండ్రుల సమక్షంలో హెచ్చరిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది అని అన్నారు. గంజాయి తాగే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి ఎల్లప్పుడు వారి కదలికలను పరిశీలిస్తున్నట్టు గడిచిన రోజుల వ్యవధిలో తొమ్మిది మంది గంజాయి అమ్మే నేరస్థుల పై 06 ఎన్డీపీస్ కేసులు నమోదు చేసి జెల్ కు పంపించినట్లు తెలిపారు. గంజాయి రహిత రాష్ట్రం లక్ష్యంగా పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలో భాగంగా మందమర్రి పట్టణంలో గంజాయి నివారించడానికి గంజాయి సంబంధిత నేరాలు చేసే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయుటకు వెనుకాడబోమని, గంజాయి అడ్డలను గుర్తించి అట్టి ప్రదేశాలపై నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. అనంతరం మందమర్రి పట్టణ ఎస్ఐ రాజశేఖర్ మరియు సిబ్బందిని అభినందించారు.

## ప్రతి ఒక్కరూ రైతులు పంటలు నమోదు చేయించుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో జూలై 25, (ప్రజా జ్యోతి)

రైతులు తమ పొలంలో సాగు చేస్తున్న పంటల వివరాలను వెంటనే వ్యవసాయ శాఖ అధి కారి వద్ద నమోదు చేయించు కోవాలని, క్షేత్రస్థాయిలో వ్యవ సాయ అధికారులు పంటల వివరాలు సేకరించాలని, రైతు పంటల వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ మారుమూల భీంపూర్ మండలంలో పంటల నమోదు వివరాలను ఆయన పరిశీలించారు. భీమ్ పూర్ మండలం లోని పత్తి చేనులో పంటల నమోదు ప్రక్రియ పరిశీ లించిన అనంతరం, జిల్లా పరి షత్ సెకండరీ పాఠశాల, అర్లీ టి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశా ల లో ఏర్పాటు చేసిన వన మ హెూత్సవం కార్యక్రమంలో మొ క్కలు నాటారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించి అర్లీ టి గ్రామ అభి వృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన వనమహెూత్సవం కార్యక్రమం లో ముఖ్య అతిథి గా జిల్లా పాలనాధికారి రాజర్షి షా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు సమస్యలను



విని ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భీంపూర్ రోడ్డు కు సంబంధించి రోడ్డు పనులకు ఇదివరకే మం జూరు ఇవ్వడం జరిగింద ని, తొందరగా మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించామని, అన్నారు.గ్రంథాలయంలో బుక్స్ ఏర్పాట్లు చేయడం జరుగుతుం దని అన్నారు. ఐటిఐ ప్రారంభం అయిన తర్వాత భీంపూర్ మం డలంలో ప్రత్యేకంగా ఐటిఐ గు రించి చాలామంది యూత్ ను ప్రోత్సాహించి శిక్షణ ఇవ్వగలిగి తే మంచి ప్యాకేజీ ఉపాధి రావ డానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ స్కూల్, కా లేజీ లో అక్కడ విద్యాబోధన అందించాలన్నది ప్రభుత్వ ల క్ష్యంకాగా, ప్రభుత్వం మంచి వి ద్య అందిస్తుంది కాబట్టి అంద రూ మంచిగా చదువుకొని ఉన్న త స్థాయికి చేరుకోవాలని ఆ కాంక్షించారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ బా గా చదువుకోవాలని చదువు తోనే మంచి భవిష్యత్ ఉందని, పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆన్నారు. అంతకు ముందు భీమ్ పూర్ లో పత్తి చేను పంటల నమోదు ప్రక్రియ ను పరిశీలించి రెట్కుతులు పం ట లను నమోదు చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి రుణమాఫీ ప్రక్రియను పరి శీలించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, జిల్లా వ్యవ సాయ శాఖ అధికారిపుల్లయ్య, వ్యవసాయ అధికారి రవీందర్, శంకర్, రెట్కుతులు, ఉపాద్యాయు లు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు జింకల బెడద తీరేదెన్నడు

**జింకల బెడదతో హడలెత్తిపోతున్న రైతులు**
**సంవత్సరాలు గడుస్తున్న ఏర్పాటు కానీ జింకల పరిరక్షణ కేంద్రం**
**రైతులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వాలకు పట్టవా**
**ఫారెస్ట్ అధికారులకు జింకల సమస్యపై విన్నవించుకున్న ఫలితం లేదు**



రాత్రి పగలు తేడా లేకుండా తమ పంటలను పాడు చేస్తున్న జింకల బెడద నుండి తమ పంట పొలాలను కాపాడండి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలో రైతులకు కృష్ణ జింకలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అసలే వర్షాలు సరిగ్గా లేక అంతంత మాత్రంగా కురిసిన వర్షాలకు పంట పొలాలను చదును చేసుకుని పత్తి,కంది విత్తనాలు విత్తుకుంటే మొలిచి మొలవని మొక్కలను రాత్రి,పగలు గుంపులు గుంపులుగా వందలాది కృష్ణ జింకలు పంట పొలాల్లోకి ప్రవేశించి మొక్కలను తినేస్తున్నాయని అప్పులు తెచ్చుకుని విత్తనాలు విత్తుకుంటే పెట్టిన పెట్టుబడి రాక తమకు తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. ఇట్టి జింకల సమస్యపై ఫారెస్ట్ అధికారులకు, కలెక్టర్ కు ఎన్నిసార్లు వినతి పత్రాలు అందజేసిన కూడా ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంత రైతులు ఎక్కువగా పత్తి,కంది,ఆముదం,పెసర పంటలు సాగు చేస్తున్నారు.

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 25 (ప్రజా జ్యోతి):
ఈ సంవత్సరం వర్షాలు కురిసి కురవక తేలికపాటి వర్షాలు పడడంతో రైతులు విత్తిన విత్తనాలు మొలక దశలో ఉండగానే జింకలు గుంపులు గుంపులుగా పొలాలలోకి ప్రవేశించి నాశనం చేస్తున్నాయని మరో మారు పంట కాపు దశలో ఉన్నప్పుడు జింకలు మొక్కలను తినడం వల్ల పంట దిగుబడి పూర్తిగా తగ్గి,రైతులు అప్పులపాలవుతున్నారు. జింకలు పంటలను నాశనం చేయడంతో పెట్టిన పెట్టుబడులతో పాటు తమ శ్రమ వృథా అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న జింకలను తరలించి తమ పంటలను కాపాడాలంటూ కృష్ణా, మాగనూర్, మక్తల్, ఊట్కూర్ మండలాలకు చెందిన రైతులు పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజాప్రతినిధులు,అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోయిందని అధికారులు రైతుల సమస్యలను పట్టించుకోకుండా తమ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. జింకల సమస్యపై అధికారులకు విన్నవించుకున్న ప్రతిసారి " అదిగో పులి అంటే ఇదిగో తోక అన్నట్లు" సామెత లెక్క కృష్ణా మండలం ముడుమాల్ సమీపంలో కృష్ణ జింకల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని కాగితపు రూపంలో తెలుపుతున్నారు తప్ప గడిచిన కొన్ని సంవత్సరాల నుండి జింకల పరిరక్షణ కేంద్రం ఏర్పాటు చేయకపోగా ఇక్కడ ఉన్న వందలాది జుంకలను తరలించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
అదే రైతు తన పొలంలో పెంచుకున్న చెట్టును తన అవసరాల కోసం ఉపయోగించుకునేందుకు కొట్టివేస్తే ఫారెస్ట్ అధికారులు ఫైన్ లు వేస్తారు తప్ప జింకలు కుంపులు గుంపులుగా పంటలపై దాడి చేసి పంటలను నాశనం చేస్తే పంట నష్టం కలిగిన రైతులకు పంట నష్టం కేటాయించే దిశగా చర్యలు చేపట్టాలని రైతులు కోరారు. ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం జింకల సంఖ్య పెరుగుతుందే తప్ప వాటి వల్ల రైతులకు నష్టం కలగనిరోజే లేదని రైతులు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు మైకు చేతిన పట్టినప్పుడు మాత్రం రైతే దేశానికి రాజని పొట్టి మాటలు చెప్పడానికి పరిమితం అవుతున్నారు కానీ రైతులు జింకల వల్ల పడుతున్న సమస్యలను పరిష్కరించక పోగా రైతుల పంట



నష్టం చెల్లించని అధికారులు జింకలను తరలించేందుకు మాత్రం చర్యలు చేపట్టారు. జింకలను తమ పంట పొలాలను నాశనం చేస్తున్నాయి బాబోయ్ అని రైతులు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేకపోతున్నాడని ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు,పంటలను పాడు చేస్తున్న కృష్ణ జింకల పై దృష్టి పెట్టి వాటిని వెంటనే ఎక్కడికైనా తరలించి రైతుల పంటలను కాపాడే దిశగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.అంతేకాకుండా జింకల వల్ల పొలాలకు రక్షణ కల్పించడంలో ప్రజా ప్రతినిధులు విఫలమవుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. జింకల గుంపుల వారి నుండి పంట పొలాలను కాపాడుకునేందుకు పొలం వద్ద గుడిసెలు వేసుకొని భార్య పిల్లలను కుటుంబ సభ్యులను ఇంటి వద్ద వదిలేసి తమ మా పంటలను రక్షించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కావున అధికారులు తక్షణమే ఈ ప్రాంతంలో ఉన్నటువంటి కృష్ణాజింకలను తరలించి తమ పంటలను కాపాడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన:చిన్నారి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి )జులై 25:
జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపల్ పరిధిలో



కుక్కల బెడద నుండి మా పిల్లలను రక్షించాలంటూ తల్లితండ్రులు ఆవేదన. కుక్కల దాడిలో గాయపడి కర్నూల్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న చిన్నారి. అయిజ మున్సిపాలిటీ కర్నూల్ చౌరస్తా నందు భీమేష్ రెడ్డి కుమారుడు వాళ్ల షాపు దగ్గర ఆడుకుంటున్న సమయంలో కుక్కలు వచ్చి దాడి చేయడం జరిగింది.ఇలాంటి పరిస్థితి జరగకూడదు అంటే కుక్కల విషయములో మున్సిపల్ అధికారులు చరియాలు తీకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా అన్వేష్ రెడ్డి

### – సన్మానించిన ఎమ్మెల్యే కూచుకుళ్ళ

నాగర్ కర్నూల్(ప్రజాజ్యోతి)25 జూలై:
తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా అన్వేష్ రెడ్డి



ఎన్నికయ్యారు.గురువారం కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న అన్వేష్ రెడ్డిని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచికుళ్ల రాజేష్ రెడ్డి అన్వేష్ రెడ్డి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్పీ జానకి

మహబూబ్ నగర్ జూలై 25 ( ప్రజా జ్యోతీ బ్యూరో )
సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, టెక్నాలజీని వాడుకుని సైబర్ నేరగాళ్లు, ప్రజలకు తెలియకుండానే వారి డబ్బులను దోచుకుంటున్నారని,




ప్రజలు అనవసర లింక్‌లు క్లిక్ చేయొద్దని, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పొద్దని అప్రమత్తతోనే మోసాలకు చెక్ పెట్టాలని జిల్లా ఎస్పీ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ-మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు, విద్యార్థులు, యువకులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని, గుర్తు తెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్, వాట్సాప్, ఫేస్ బుక్ చాటింగ్‌కు దూరంగా ఉండాలని, ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దని ఎస్పిగారు సూచించారు.

లాటరీలు, బ్యాంకుల రివార్డు పేరిట, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్ల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ప్రజలకు ఆశ చూపి మోసం చేస్తున్నారని, బ్యాంక్ నుంచి మట్లాడుతున్నామని, ఆధార్ నంబర్ చెప్పండని, మీ ఏటీఎం పని చేయడం లేదని, కారు గెల్చుకున్నారని, మనీ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో, క్రెడిట్ కార్డులిమిట్ పెంచుతామని ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళు ప్రజలను మోసగిస్తూ తెలియకుండానే డబ్బులు కాజేస్తున్నారని ఎస్పి పేర్కొన్నారు. ఎపికే ఫైల్స్ డౌన్లోడ్ చేయొద్దని అలాగే పోలీస్ అధికారుల ఫోటోలు డిపి గా పెట్టుకొని మీపై క్రిమినల్ కేసులు నమోదు చేయబ్డునని మీమమ్మల్ని భయపెట్టొచ్చు కావునా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు గోల్డెన్ అవర్ (గంటలోపు) కాల్ చేసి వివరాలు తెలియజేస్తే డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందని ఎస్పి గారు పేర్కొన్నారు. సైబర్ నేరాల నివారణ కోసం పలు అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అలాగే%ఝుష్ఠ్రుఎబఎఉుష్ఠ్రుతీబిఎఎవతీబింవఎబతీఖ్ఎ% ఇన్స్టాగ్రం ని ఫాలో అయితే ప్రతినిత్యం అప్డేట్స్ ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## విద్యార్థినిలు కష్టపడి చదువాలి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ జూలై 25 ( ప్రజా జ్యోతీ బ్యూరో )
చిన్న చింత కుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వడ్డేమాన్ సందర్శించిన జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి విద్యార్థినిలు కష్టపడి చదవాలని, కష్టపడి చదివితేనే ఉన్నత విద్య నభ్యసించి ఆసక్తి ఉన్న రంగం లో జీవితం లో స్తిరపడతారని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర అన్నారు
జిల్లా కలెక్టర్ వడ్డేమాన్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి . ప్రస్తుతం అడ్మిషన్ ల గురించి అడిగే తెలుసుకొని మొత్తం అడ్మిషన్లు 260 వరకు విద్యార్థులు ఉంటారు ఒక పదో తరగతిలో తెలుగు , ఇంగ్లీష్ మీడియం కలిసి 62 మెంబర్స్ ఉంటారు 10వ తరగతి గదులను సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో జిల్లా కలెక్టర్ సంభాషించారు. విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడి బాగా చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని కోరారు. కష్టపడి చదివితే మంచి విజయాన్ని సాధించా వచ్చు తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించి బలవంతకమైన పోషక ఆహారం తీసుకోవాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల గురించి పనులు పూర్తయ్యావని వాటిని తెలుసుకున్నారు.



## జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై25:
నారాయణపేట జిల్లాలోని మక్తల్,మరికల్,నారాయణపేట లో దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ తెలిపారు.రాత్రి సమయంలో ప్రజలు గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఒంటిగంట నుండి నాలుగు గంటల మధ్యలో దొంగతనాలు చేసి దొరికిన సొమ్ముతో జల్సాలు చేస్తూ, పేకాట ఆడుతూ, షార్ట్ ఫిలిం తీస్తూ, డబ్బులు అయిపోయాక మళ్ళీ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు పోలాకి అప్పలనాయుడు అలియాస్ నాయుడు తండ్రి లేట్ అమ్మన్న నాయుడు వయస్సు 43 సంవత్సరాలు వృత్తి కారు డ్రైవింగ్, చేపనపేట గ్రామం,పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నిందితుని వివరాలు గురువారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పత్రికా సమావేశం ఏర్పాటు చేసి నిందితుని వివరాలు వెల్లడించారు.నిందితుడు తేది:04.05.2024 తేదీన మరికల్లో, నారాయణపేటలో 7.07.2024, 8.07.2024 తేదీన మక్తల్లో మండలంలోని సంఘం బండ ద్వారకా నగర్ లో అర్ధరాత్రి చొరికి పాల్పడ్డాడు. నిందితుడు దొంగతనాలు చేయడానికి ఇంట్లోని చిన్న చిన్న వస్తువులను ఉపయోగిస్తూ తాళాలను సులువుగా ఓపెన్ చేస్తూ చోరీలకు పాల్పడేవాడు.నిందితుని సీసీ కెమెరాల ద్వారా గుర్తించడం జరిగింది అని ఎస్పీ గారు తెలిపారు.ఈరోజు ఉదయం మక్తల్ శివారులో వాహనాల తనిఖీల్లో నిందితుని పట్టుకోవడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. నిందితుడు దొంగతనాలు మరియు చోరీలకు పేరు మోసిన నేరస్థుడు అతడు గతంలో హైదరాబాదు, రాచకొండ,









సైబరాబాద్ ప్రాంతాల్లో పలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా జైల్లో శిక్ష అనుభవించి 2021లో జైల్ నుండి బయటికి వచ్చిన తర్వాత మళ్లీ చోరీలకు పాల్పడుతూ ఐదు నెలల వ్యవధిలో మక్తల్, మరికల్, నారాయణపేటలో పట్టణాల్లో 06 చోరీలు చేసి భారీగా బంగారం, వెండి ఆభరణాలు, కొంత నగదు దోచుకెళ్లినట్లు నిందితుడు అంగీకరించాడు ఈ 06 కేసులలో 75.1 తులాల బంగారం, 35 తులాల వెండి వస్తులు, (4,00,000/-) నాలుగు లక్షల నగదు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు.డిఎస్పీ ఎన్ లింగయ్య పర్యవేక్షణలో దొంగతనాల కేసుల్లో నేరస్తుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన మక్తల్, మరికల్ సిఐలు చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, మురళి, కానిస్టేబుల్స్ రవీంద్రనాథ్, తిరుపతి రెడ్డి నరేష్ యాదవ్, అశోక్ కుమార్, శ్రీకాంత్ ఐటికోర్ శ్రీనివాసులు లను ఎస్పీ అభినందించి రివార్డు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్బిసిఐ రామ్ లాల్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జులై 25( ప్రజా జ్యోతి ప్రతినిధి)
ప్రభుత్వ ఆసుపత్రులకు పలు రకాల రోగాలతో వచ్చే ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను





అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్యులను ఆదేశించారు.గురువారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని యాభై (50) పడకల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో మొత్తం ఎంత మంది వైద్యులున్నారు, విధులకు హాజరైన సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎంతమంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివరాంను వివరాలు అడిగితెలుసు కున్నారు. అనంతరం హాస్పిటల్లోని ఆపరేషన్ థియేటర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ సెంటర్ డయాలసిస్ సెంటర్, ఓపి, అత్యవసర వైద్య విభాగాన్ని,పరిశీలించారు. ఆస్పత్రి లోని బ్లడ్ బ్యాంకు ను సందర్శించి రక్త నిల్వలు గురించి అడిగి తెలుసుకొన్నారు.ఎల్లప్పుడు ఆసుపత్రిలో అన్ని రకాల రక్త నిలువలను ఉంచుకోవాలని ఆదేశించారు.పాముకాటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, వెల్దండ మండలం కోనేటి వారి తండా కు చెందిన లోక్య నాయక్, నుండి జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిమ్మాయిపల్లి కి చెందిన సాయి లకు, వివిధ రోగాలతో చికిత్స పొందుతున్న పలువురు రోగులను కలెక్టర్ అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు .ఆసుపత్రికి సరఫరా కావలసిన మందులు అందుతున్నాయా లేదా అని పూర్తి సమాచారాన్ని అందజేయాలని ఆదేశించారు. ఎప్పుడు ఎలాంటి సమస్యలతో రోగులు వస్తారో తెలియని పరిస్థితి కాబట్టి వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సీజన్లో డెంగీ, మలేరియా వంటి జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున అంటువ్యాధులు ప్రబలే గ్రామాల్లో అత్యవసర వైద్యసేవలు నిర్వహించి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే విధంగా వైద్యాధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఇప్పటివరకు ఎంతమందికి వైద్య సహాయం అందించారని కలెక్టర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు నార్మల్ డెలివరీలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆస్పత్రి పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని సూపరింటెండెంట్ ని ఆదేశించారు.హాస్పిటల్ లో ఏమైనా సమస్యలు ఉంటే తమకి తెలియజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది కి సూచించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరిండెంట్ శివరాం, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ రోహిత్ తదితరులు ఉన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలి : జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు

గద్వాల జూలై 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):
14 సంవత్సరాల లోపు మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు హెచ్చరించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని తన ఛాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఆపరేషన్ ముస్కాన్ జులై 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. బాల్యాన్ని బాలల హక్కులను హరించడం నేరమని,14 ఏళ్ల లోపు చిన్నారులు చదువుకునేందుకు బడుల్లో ఉండాలే తప్ప పనిలో ఉండకూడదని అన్నారు. పనిలో పెట్టుకునే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.



ఆపరేషన్ ముస్కాన్ లో పట్టుబడిన బాల కార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాల్లో చేర్పించడం జరుగుతుందన్నారు.బాల కార్మికులతో పాటు బిక్షాటన, చెత్త సేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీములు చురుకుగా పని చేస్తున్నాయని ఇప్పటి వరకు 14 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయముతో పని చేయాలన్నారు.ఇటుక బట్టీల్లో, భవన నిర్మాణాల్లో పని చేసే పిల్లలను గుర్తించి వారిని కాపాడాలని డీసిపీఓలను ఆదేశించారు.ప్రజల్లో అవగాహన కల్పించి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమమును సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా శిశు సంక్షేమ అధికారిని సుధారాణి,జిల్లా విద్యా శాఖ అధికారిని ఇందిర,చైల్డ్ వెల్ ఫేర్ చైర్ పర్సన్ సహదేవుడు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్,సిడిపిఓలు, ఎన్.జీ.ఓలు,చైల్డ్ లైన్ సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లతో సమీక్ష సమావేశం

### - పలు సూచనలు చేసిన వైద్య అధికారులు

వనపర్తి, జులై 25 (ప్రజా జ్యోతి)
సిజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాసులు ఆదేశించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో గురువారంజిల్లాస్థాయి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, సూపర్ వేజర్లు, హెల్త్ అసిస్టెంట్, మేల్, ఫిమేల్ లతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, గ్రామాలలో నీటి నిలువఉన్న ప్రదేశాలను గుర్తించి దోమల అభివృద్ధి చెందకుండాఆయిల్ బాల్స్ వేయాలని, దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టాలని ఆయనఆదేశించారు. మాతా శిశు సంరక్షణలో భాగంగా ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీని ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ తో పాటు 100శాతం నాలుగు చెకప్ లు చేయించాలన్నారు.రిస్క్ ఉన్న గర్భిణీ స్త్రీలను, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలను కచ్చితంగా గుర్తించాలన్నారు. ప్రతి ఒక్క గర్భిణీ మహిళకు బర్త్ ప్లాన్ చేయాలన్నారు. ప్రతిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ సర్వీసెస్ నుఆన్ లైన్ అప్డేషన్ 100 పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ప్రతి ఒక్క టీబీ పేషంటును కచ్చితంగా ఫాలోఅప్ చేయాలని, పుట్టిన ప్రతి శిశువుకువ్యాధి నిరోధక టీకాలను అందేవిధంగా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాసులు, డాక్టర్ సాయినాథ్ రెడ్డి పిఓ, డాక్టర్ ఝాన్సీ పిఓ, డాక్టర్ వంశీకృష్ణ పిఓ, డాక్టర్ మంజుల పిఓ,డాక్టర్ పరిమిల పిఓలుపాల్గొన్నారు.

# సిసి రోడ్లు వేయాలని గ్రామస్తుల నిరసన

## నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు :

తిరుమలగిరి జూలై 24 (ప్రజా జ్యోతి) :

సంబంధిత అధికారులతోపాటు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం మూలంగా తమ గ్రామంలో ఇటీవల కురిసిన తుఫాను వర్షాలకు వీధులన్నీ బుధమయం కావడంతో ప్రజలు నడవలేని స్థితిలో ఉ



న్నారని గ్రామ ప్రజలు వీధులలో వరి నాట్లు వేసి నిరసన తెలిపిన సంఘటన బుధవారం నాడు తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో జరిగింది ఈ సందర్భంగా పలువురు ప్రజలు మాట్లాడుతూ తమ గ్రామంలో సిసి రోడ్లు వేయకపోవడం మూలంగా చినుకు పడితే వీధులన్నీ బురద మయంగా మారిపోతున్నాయని తెలిపారు గ్రామానికి ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ కూడా గతంలో పనిచేసిన ప్రజాప్రతినిధులు అధికారులు గానీ తమ గ్రామాన్ని పట్టించుకోవడంలేదని ఆరోపించారు ప్రజా ప్రతినిధుల అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తాము వీధులలో వరి నాట్లు వేసి నిరసన తెలియజేశామని అన్నారు ఇప్పటికైనా అధికారులకు కనువిప్పు కలిగి తమ వీధులలో సిసి రోడ్డు వేయాలని పలువురు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బి రవి ప్రవీణ్ సురేష్ సోమయ్య జయమ్మ వెంకటయ్య గిరి శారద సందీప్ తదితరులు పాల్గొన్నారు

# చలో పోచంపల్లి కార్యక్రమానికి భారీగా తరలిన నేతన్నలు.

## ఆలేరులో ర్యాలీగా వెళ్తున్న నేతన్నలు.

ఆలేరు, జూలై 24(ప్రజాజ్యోతి):
చేనేత రంగాన్ని పరిరక్షించాలని చేనేతకు చట్టబద్ధత కల్పించాలని



డిమాండ్ చేస్తూ చేనేత కార్మికులు చేపట్టిన చలో పోచంపల్లి కార్యక్రమానికి ఆలేరు పట్టణం నుండి గురువారం పెద్ద ఎత్తున నేతన్నలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేష్ మాట్లాడుతూ ప్రింటింగ్ చీరల వలన చేనేత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 1986 చట్టం ప్రకారం ప్రింటింగ్ చీరలను ఆపాలని, ప్రింటింగ్ చీరలతో చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి కుటుంబమే గడవడం కష్టంగా మారిందని అన్నారు. అంతకుముందు చలో పోచంపల్లి కార్యక్రమం సందర్భంగా ఆలేరు పట్టణంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఆలేరు పట్టణ పద్మశాలి అధ్యక్షుడు పాసికంటి శ్రీనివాస్, బింగి నరసింహులు పూలమాలలు వేసి చేనేత కళాకారులతో స్వామి వివేకానంద విగ్రహం వరకు 300 మంది నేతన్నలు భారీ ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమానికి పద్మశాలీలు, నేతన్నలు నాలుగు డీసీఎంలలో తరలి వెళు తున్నట్లు ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిక్క శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బేతి రాములు, పద్మశాలి సంఘం నాయకులు పద్మ సుదర్శన్, బడుగు జహంగీర్, ఆడెపు బాలస్వామి, గుజ్జ అశోక్, బోగ సంతోష్, భోగ వెంకటచలం, ఎలగందుల యాదగిరి, రేగోటి వెంకటేష్, మెరుగు శ్రీధర్, రచ్చ దత్తు, ఎలగందుల ఉ మా ఋషి, సత్య ఋషి, చిట్టిమెల్ల వెంకటేష్, గట్టు రాజు, కటకం లక్ష్మణ్, చింతకింది గిరి, చింతకింది కృష్ణమూర్తి, అమృతం నర్సింలు, ఎల వెంకటేష్, ఎల చంద్రమౌళి, రచ్చ హనుమంతు, గుండు విటల్, బేతి ఉ ప్పలయ్య, చింతకింది సత్యనారాయణ, చందా ఉపేందర్, చిట్టిమల్ల కృష్ణ తదితరులున్నారు.

# అనారోగ్యంతో మరణించిన బాల నరసయ్య కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందజేత.

ఆలేరు, జూలై 24(ప్రజాజ్యోతి):

ఆలేరు పట్టణం ఆరో వార్డు శాంతినగర్ జంగాల కాలనీకి చెందిన కళ్లెం బాల నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయము తెలుసుకున్న



ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద అయినా బాల నరసయ్య కుటుంబం ఇల్లు లేకుండా రేకుల షెడ్డులో నివాసం ఉ ంటున్న వారి దీనస్థితికి సానుభూతి తెలుపుతూ బిక్షమయ్య గౌడ్ బాల్ నరసయ్య భార్య ఉప్పలమ్మకు ఆర్థిక సాయం అందజేసినట్లు ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, కౌన్సిలర్ రాయపురం నరసింహులు, యువజన అధ్యక్షుడు పల్లె మహేష్ గౌడ్, కాలనీవాసులు పడతం జాషువా, మోతే అబ్రహం, మోతే సారయ్య, మోతే లాలు, మోతే నరసింహులు, మోతే జాన్ తదితరులు ఉన్నారు.

# మృతురాలు కుటుంబానికి మంత్రి ఆర్థిక సహాయం

నల్లగొండ జులై 25, (ప్రజా జ్యోతి)

నల్లగొండ పట్టణంలోని గాంధీనగర్ 39 వార్డుకు చెందిన కొండ్రతి అంజమ్మ గుండెపోటుతో మృతి చెందారు.
విషయం తెలుసుకున్న రోడ్లు %డ% భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే స్పందించి తక్షణ సహాయం కింద పార్టీ శ్రేణుల ద్వారా గురువారం రూ.10 వేల సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, బోనగిరి ప్రభాకర్ ,బోడ ప్రభాకర్, సాయి ,ఆవుల వెంకన్న పాల్గొన్నారు. అదేవిధంగా పెద్దసూరారం గ్రామంలో. నల్గొండ మండలం పెద్ద సూరారం గ్రామంలో ముసుకు సుజన అనారోగ్యంతో మృతి చెందగా గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.అనంతరం వారి కుమారులు సైదులు,రవిలను పరామర్శించి వారికి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దహన సంస్కారాల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి గిరి యాదవ్, మాజీ ఎంపీటీసీ పెండెం రత్నమాల పాండు, ఏడు దొడ్ల వెంకటరామిరెడ్డి, నరేష్ పటేల్, ప్రవీణ్, పురుషోత్తం,వెంకన్న, జానయ్య,



యాదయ్య ,బిక్షం, లింగయ్య, యాదయ్య, వీరయ్య,కృష్ణయ్య ,ముత్తయ్య వెంకటయ్య వాసు,తదితరులు పాల్గొని వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

# శిథిలవస్తులో ఉన్న ఇండ్లను గుర్తించేది ఎప్పుడు?

## ప్రమాదాలు జరిగితే తప్ప ప్రజల వైపు చూడరా?

చింతపల్లి జూలై 25 (ప్రజాజ్యోతి)
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే గ్రామాలు చిత్తడయ్యాయి. మండలంలో ఉన్న 34 గ్రామపంచాయతీలో పరిస్థితి ఇదే నెలకొంది.ఇప్పటి కొన్ని గ్రామాల్లో శానిటైజింగ్ సరిగ్గా చేయకపోవడంతో దోమల నుండి కాపాడే మహాప్రభువు అంటూ ప్రజలు వేడుకుంటున్నారు. పురాతనంలో కట్టిన ఇండ్లు గుర్తించి సహాయక చర్యలు చేపట్టాలనిప్రజలు కోరుతున్నారు. గ్రామ పంచాయతీలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు ప్రతి



గ్రామంలో శిథిలాస్తులో ఉన్న ఇళ్లను గుర్తించాలి. అదేవిధంగా అలాంటి ఇండ్లు ఉన్నట్టయితే మండల అధికారులు సహాయ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో వర్షాల ప్రభావంతో వీధిలైట్లు పూర్తిగా రాకపోవడంతో ప్రజల చీకట్లోనే మగ్గుతున్నారు.ఇప్పటికైనామండల అధికారులు స్పందించి గ్రామాల్లో శిథిలావస్తులో ఉన్నటువంటి ఇండ్లను గుర్తించి అదేవిధంగా వీధిలైట్ల సమస్యలు పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.
ఎంపీవో ప్రవీణ్ శ్రీధర్ వివరణ...
చింతపల్లి మండలం లో ఉన్న 34 గ్రామపంచాయతీలో ఇప్పటికీ శానిటైజెన్ పనులు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో పురాతన కాలంలో కట్టినటువంటి ఇండ్లు ఏమైనా ఉంటే వాటిని గుర్తించి సహాయక చర్యలు చేపడతామని ఎంపీవో ప్రవీణ్ శ్రీధర్ తెలిపారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులన్నీ ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలి

**పాఠశాల లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు, సెక్యూరిటీని ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఎల్లారెడ్డి గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ**

నల్లగొండ జులై 25(ప్రజాజ్యోతి):
నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, ఎల్లారెడ్డి గూడ జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన



పనులన్నీ ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన ఎల్లారెడ్డి గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులు, వంటగది, తాగునీటి సౌకర్యం, ప్రహరీ, పాఠశాల ఆటస్థలం, టాయిలెట్స్ తదితర సౌకర్యాలను పరిశీలించి వివరాలను హెడ్మాస్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో టాయిలెట్స్ తో పాటు, తాగునీటి మరమ్మతులు, తరగతి గదుల మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వీటన్నిటిని ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పాఠశాల ప్రహరీ ఎత్తు పెంచాలని, పాఠశాలలకు అనుకొని ఉన్న స్థలాన్ని చదును చేస్తే విద్యార్థులు ఆడుకునేందుకు అనువుగా ఉ ంటుందని, అదేవిధంగా పాఠశాల హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి ఆనుకొని ఉండటం రోడ్డు నుండి పాఠశాలకు మల్లే చోట మలుపు ఉన్నందున ఎక్కువగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ప్రహరీ చిన్నగా ఉండటం వల్ల సాయంత్రం, రాత్రి సమయాలలో పాఠశాలలోకి జులాయిలు వస్తున్నారని, పాఠశాల లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు, సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థులు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముందుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను పూర్తి చేసిన తర్వాత రెండవ విడత తక్కిన సమస్యలన్నింటిపై దృష్టి సారిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల తో ముఖాముఖి మాట్లాడారు.



బయోలాజికల్ సైన్స్ పాఠం జరుగుతుండగా, డిజిటల్ విధానం ద్వారా పిల్లల పరిజ్ఞానాన్ని, డిజిటల్ బోధన తీరును ఆయన పరిశీలించారు. మొత్తం పాఠశాలలో 109 మంది విద్యార్థులు ఉన్నారని, సరిపోయినన్ని తరగతి గదులు, సౌకర్యాలు ఉన్నాయని పాఠశాల హెడ్ మాస్టర్ జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. గత సంవత్సరం 25 మంది పదవ తరగతి విద్యార్థులకు గాను 22 మంది ఉత్తీర్ణత సాధించారని, ఒకరికి 9.2 జిపిఏ వచ్చిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల మాదిరిగానే ప్రభుత్వ పాఠశాలలో సైతం విద్యార్థులు 10 కి 10 జీపీఏ వచ్చే విధంగా కష్టపడి చదవాలని, పాఠశాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మనిషి జీవితంలో 22 సంవత్సరాల వయసు వచ్చేవరకు చాలా ముఖ్యమైన సమయమని, ఎట్టి పరిస్థితిలలో దీనిని వృధా చేసుకోవద్దని, అలాగే చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా బాగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఎవరికీ వారు వారిని తీర్చిదిద్దుకునేందుకు కష్టపడి చదవడం ఒక్కటే మార్గం అని తెలిపారు. డి ఆర్ డి ఓ, మండల ప్రత్యేక అధికారి నాగిరెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ భూమన్న, డిప్యూటీ ఇంజనీర్ మహేష్ ఎంపీడీవో ఉమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# బడ్జెట్లో వ్యవసాయానికే అధిక ప్రాధాన్యత

**అన్ని వర్గాలకు సమన్యాయంగా బడ్జెట్ కేటాయింపు**

కోదాడ టౌన్ జూలై 25( ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం శుభసూచికమని మరోసారి



కాంగ్రెస్ రైతుల ప్రభుత్వంగా తన మార్క్ చూపించిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకుడు, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు రాయపూడి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు గురువారం వారు మాట్లాడుతూ... రుణమాఫీకి రైతు భరోసా కు, సంక్షేమ శాఖలకు, సాగునీటి పారుదలకు ,విద్యుత్ శాఖకు ,వైద్య శాఖకు, గృహ నిర్మాణ శాఖకు సంబంధించి బడ్జెట్లో సమన్యాయం చేసిందని, ఈ బడ్జెట్ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయనున్నదని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో ప్రభుత్వం పేదలకు చేయూతను అందించడం ప్రభుత్వం పేదలకు చేయూతను అందించిందని తెలిపారు.

# కొండ మల్లేపల్లి లో సిపిఐ ఎం దేవరకొండ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

- కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ వ్యక్తుల అనుకూల బడ్జెట్
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ

కొండమల్లేపల్లి, జూలై 25, ప్రజాజ్యోతి:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు చేసిన కేటాయింపులకు పొంతనలేదని హామీలను అమలు చేయకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పోరాడుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం జూలై 23న ప్రవేశపెట్టిన 48,20,512 కోట్ల బడ్జెట్ బడా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని, కేంద్ర ప్రభుత్వం మాటల్లో ఆర్భాటం తప్ప చేతల్లో శూన్యమేనని,రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రవేశపెట్టిన 2,91,191 కోట్ల బడ్జెట్ ఎన్నికల ముందర ఇచ్చిన వాగ్దానాలకు చేసిన కేటాయింపులు పొంతనలేదని విమర్శించారు.గురువారం సిపిఐ ఎం దేవరకొండ నియోజకవర్గం స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మల్లెపల్లి మండల కేంద్రంలో సాయి కృప ఫంక్షన్ హాల్ లో జరిగాయి.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక కార్పొరేట్ వ్యాపార అనుకూల బడ్జెట్ ఇది అని విమర్శించారు. ఉపాధి, ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంటూ ఆర్భాటంగా మాటల్లో గొప్పలు చెప్పుతూ ఆచరణలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలం గడిపితే ప్రజలను సమీకరించి సమరసిల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, పీఏ పల్లి చింతపల్లి, చందంపేట మండల కార్యదర్శి లు పెరికే విజయ్ కుమార్, ఉడుగుండ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరిస్తాం

## భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరి,జులై 25 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణ లోని ప్రభుత్వ,జూనియర్,కళాశాల లో ఉన్న సమస్య లను త్వరగా పూర్తిచేస్తామని,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు,కాలేజీ



గ్రౌండ్ ను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్నటువంటి సమస్యలను కళాశాల ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసు కన్నారు.విద్యార్థుల కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరలో అన్ని సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు

# రెవిన్యూ డివిజన్ ఏర్పాటుపై అధికార ప్రకటన చేయాలి.

## సమావేశంలో మాట్లాడుతున్న పసుపునూరి వీరేశం.

ఆలేరు, జూలై 25(ప్రజాజ్యోతి):
రెవెన్యూ డివిజన్ గా ఆలేరు ప్రకటిస్తూ అధికార ప్రకటన చేయాలి అని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. గత సంవత్సరం నవంబర్లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని



ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఆలేరు డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ఎమ్మెల్యే పై ఒత్తిడి తెచ్చే క్రమంలో గురువారం ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో అఖిలపక్ష కమిటీ నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలలో యాదగిరిగుట్ట మరియు ఆలేరులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ప్రజలకు వాగ్దానం చేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే వస్తే ఆలేరును రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్న ఇంతవరకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి నుండి ఎలాంటి స్పందన లేదు అన్నారు. గతములో టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు 2021 వ సంవత్సరంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి త్వరలో ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని అధికారికంగా ప్రకటించిన అమలుకు నోచుకోలేదని ఇది ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ఆలేరు అభివృద్ధి జరగాలంటే ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు అయితే తప్ప వేరే అవకాశం లేదని నిజంగా ఆలేరు అభివృద్ధి వుంటే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు వెంటనే స్పందించి ఇక్కడి ప్రజలకు హామీ ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి ఆలేరు రెవిన్యూ డివిజన్ సంబంధించిన అధికార ప్రకటన చేయించాలని అఖిలపక్ష కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామని, లేని పక్షంలో మళ్లీ పెద్ద ఎత్తున ప్రజా ఉ ద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, కేమిడి ఉప్పలయ్య, కళ్లెపు అడవయ్య ,పంగ రవి, నంద గంగేష్, కటకం రవి, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ బేస్ క్యాంప్ సిబ్బందిపై దాడి

– నిందితులపై కేసు నమోదు

– ఆలస్యంగా వెలుగు వచ్చిన సంఘటన





**ఆర్మూర్, జూలై 25( ప్రజా జ్యోతి)** కమ్మర్ పల్లి అటవీ క్షేత్ర పరిధిలోని బేస్ క్యాంప్ సిబ్బందిపై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే నర్సాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురిపై కేసు నమోదయింది. ఎఫ్ ఆర్ వో రవీందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బషీరాబాద్ బీట్ పరిధిలోని కోనసముందర్ అటవీ ప్రాంతంలో మంగళవారం అర్ధరాత్రి నర్సాపూర్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు జెసిబితో అటవీ భూమిని చదును చేస్తున్నారని సమాచారం అందడంతో సెక్షన్ ఆఫీసర్ రాజు, బీట్ ఆఫీసర్ సునీత, తిరుపతి వెళ్లారు, రిజర్వ్ ఫారెస్ట్ లో నుంచి బయటకు వస్తున్న జెసిబి ని విచారణ కోసం అటు అధికారులు ఆపేందుకు ప్రయత్నించగా, ఆపకుండా సదరు వ్యక్తులు నరసాపూర్ గ్రామం వైపు వెళ్లారు. బేస్ క్యాంపు సిబ్బందికి సమాచారం అందించగా,వారు చేరుకొని జెసిపిని నిలిపివేశారు, వాహనం లో నుంచి కిందికి దిగిన ముగ్గురు వ్యక్తులు బేస్ క్యాంపు సిబ్బందిపై దాడి చేయగా, వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అబ్దుల్ ముజాహిద్, గాఫర్ అబ్దుల్, జావిద్ అబ్దుల్ జుబేదర్, జెసిబితో ఉన్నట్లు గుర్తించారు. ఎఫ్ ఆర్ వో ఫిర్యాదు మేరకు పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. నిందితులపై గత ఏడాది అటవీ భూమి ఆక్రమణ కేసు నమోదయి ఉందని తెలిపారు..

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి



**ఎడపల్లి,జూలై 25 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలబాలికల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడమే ఉపాధ్యాయుల లక్ష్యం అని ఏ ఆర్ పి క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ తెలిపారు.ఎడపల్లి మండలం ఏఆర్పి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాటికి ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం 4వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ బాలబాలికలు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు.విద్యార్థులకు ఆటపాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు వారి భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని అన్నారు.ఉపాధ్యాయులు బోధించే అంశాలపై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, సాయిలు,స్రవంతి,సురేందర్ గౌడ్,రాజేశ్వర్, భూషణ్,రాజేశ్వరి,జయలక్ష్మి, గంగారాం,శివానందం,పి ఆర్ పి సుమలత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై ప్రత్యేక్య సమీక్ష సమావేశం!

– సమీక్ష సమావేశం నిర్వహించిన పంచాయతీ ప్రత్యేక్య అధికారి తహసిల్దార్ అనిల్ కుమార్





**రాజంపేట జులై 25(ప్రజాజ్యోతి):-** రాజంపేట మండలం తలమడ్ల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తహసీల్దార్ అనిల్ కుమార్ గురువారం గ్రామపంచాయతీలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ అధికారులతో పాలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామ సమస్యలపై చర్చించి, గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. పన్నులు వసూలు పై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుధ్య పనులు ప్రతిరోజు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఇంట్లో మొక్కలు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ కు ఆయన సూచించారు. అలాగే గ్రామంలోని ప్రధాన సమస్య వీధి కుక్కల సమస్యను డి.హెచ్ ఓ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. గ్రామ పాఠశాలలో ఎలాంటి సమస్యలు రాకుండా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొమ్మటి బిక్షపతి ని, ఏ ఏ పి చైర్మన్ లత కు ఆదేశించారు.అంగన్వాడి, ఆశా కార్యకర్తలకు డీలర్లకు తగు సూచనలు ఇచ్చారు. విద్య ఆరోగ్య విషయంలో తన దృష్టికి ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నవీన్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, కారోబార్ సృజన్, రేషన్ డీలర్ భాస్కర్,అంగన్వాడి కార్యకర్తలు సుశీల,శ్రీదేవి, రూప, ఆశా కార్యకర్త శ్యామల, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## రాజంపేటలో పారిశుద్ధ పనులను ఆకస్మితిగా తనిఖీ చేసిన డిపిఓ శ్రీనివాసరావు





**రాజంపేట జూలై 25 (ప్రజాజ్యోతి):-** రాజంపేట గ్రామపంచాయతీ లో జరుగుతున్న పారిశుద్ధ పనులను గురువారం డిపిఓ శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలో పర్యటించి పారిశుధ్య పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.పారిశుధ్య పనుల పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి గ్రామపంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు ఇచ్చారు. గ్రామపంచాయతీ సిబ్బందికి రైన్ కోట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ శ్రీనివాస్,ఎంపీడీవో రాజేశం,ఎంపీవో రఘురాం పంచాయతీ కార్యదర్శి, కారోబార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై కళాశాల విద్యార్థులకు అవగాహణ



**కామారెడ్డి జిల్లా దోమకొండ , 25 జూలై ( ప్రజా జ్యోతి ) .** దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం కామారెడ్డి కళాబృందం చే సైబర్ నేరాల తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా షీ టీం, సైబర్ నేరాలు , మానవ అక్రమ రవాణా నిర్మూలన తదితర అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితులలో 100, 108, 1930, 151 టోల్ ఫ్రీ నెంబర్లు, వాటి విలువలను తెలిపారు. ఇక షీ టీం నెంబర్ 871 268 60 94 సైబర్ నేరాలు పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎస్సైసుబ్రహ్మణ్య చారి సిబ్బంది, కళాబృంద సభ్యులు, ప్రభాకర్ కళాశాల లెక్చరర్లు శేషారావు సాయిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామస్థాయి సమస్యలపై మండల అధికారులు సమావేశం





**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) జూలై 25.** మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో రాబోయే రెండు మూడు రోజులలో భారీ వర్షాలు ఉన్నందున మండల సిబ్బంది అందరూ గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఎలాంటి ప్రాణ నష్టం కాకుండా కూలిపోయే ఇండ్లు ఉంటే ఆ యొక్క కుటుంబాలను వేరే చోట వసతి కల్పించాలని చెప్పడం జరిగింది. గ్రామాలలో ఎప్పటికప్పుడు శానిటేషన్, నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని రెండు మూడు రోజులకు ఒకసారి ఫాగింగ్ చేయాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగిస్తూ గ్రామాలలో ఎలాంటి వ్యాధులు రాకుండా చూసుకోవాలని కార్యదర్శులకు చెప్పడం జరిగింది. ఒకవేళ ఏమైనా వ్యాధులు వస్తే సంబంధిత వైద్య సిబ్బందికి ఏ ఎన్ యం, ఆశ సంబంధిత ఆరోగ్యశాఖ అందుబాటులో ఉండాలని డివిజనల్ పంచాయతీ అధికారి సురేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాజేందర్, తహసిల్దార్ సతీష్ రెడ్డి, మండల విద్యాధికారి సేవల, ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుల అరెస్ట్ రిమాండ్

– యెల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు




**కామారెడ్డి బ్యూరో 25 జూలై (ప్రజా జ్యోతి)** హత్య కేసులో నిందితుల అరెస్ట్ రిమాండ్ కు తరలించినట్లు యెల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు.తేదీ 19.07.2024 నాడు వడ్లూర్ ఎల్లారెడ్డి విలేజ్, సదాశివ నగర్ మండలానికి చెందినటువంటి జీర్ల చిన్న మల్లయ్య వారికి గల మేకలను మేపుటకు ఉదయం ఇంటి నుండి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి రాకపోయేసరికి తన కుమారుడు జీర్ల ప్రదీప్ తన తండ్రి తప్పిపోయినట్టుగా సదాశివ నగర్ పోలీస్ స్టేషన్ లో తేదీ 20.7 20204 న ఫిర్యాదు చేయగా సదాశివనగర్ పోలీస్ స్టేషన్ నేరం నెంబర్ 199/2024 %ఖ/ష్త్ర% మిస్సింగ్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా డీఎస్పీ ఎల్లారెడ్డి గ?ఆదేశానుసారము రెండు ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి, గ్రామంలో సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా, జీర్ల చిన్న మల్లయ్య యొక్క మొబైల్ మల్లన్న గుట్ట గ్రామ శివారులో స్విచ్ ఆఫ్ అయినట్లుగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తెలిసింది. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తును వేగవంతం చేయగా, గ్రామానికి చెందినటువంటి కందూరి పెద్దసాయిలుతో మృతుడు జీర్ల చిన్న మల్లయ్య వెళ్లినట్లుగా విలేజ్ లో సీసీ కెమెరా లో గల సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తెలిసింది.విషయంపై లోతుగా దర్యాప్తు చేయగా వడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన కులానికే చెందిన గుంధాది సుమన్, జోగు బీరయ్య,కందూరి పెద్ద సాయిలు కలసి గతంలో వారి మధ్య జరిగిన గొడవలు, గతంలో సుమన్, బిరయ్యలు కలసి కొబ్బరి బోండాలు దొంగతనం చేసిన విషయంలో మృతుని కొడుకు ప్రవీణ్ ప్రత్యక్ష సాక్షిగా ఉన్నాడు, ఈ దొంగతనం జరిగిన విషయంలో పలుమార్లు మృతుడు, సుమన్ ను మరియు బీరయ్యను, దొంగతనం చేసిన విషయంలో కించపరిచే విధంగా గ్రామంలో అందరి ముందర, వారి పరువు కలిగే విధంగా తిట్టడంతో పాటు అలాగే మృతుడు మంత్రాలు చేసి, గోర్లకు పిల్లలు పుట్టకుండా కడుపోలోనే చనిపోయేవిదంగా మంత్రలూ చేస్తున్నాడని వీషయాలనన్నింటిని మనసులో పెట్టుకొని, గత 3 నెలల క్రితం జీర్ల చిన్న మల్లయ్య కొడుకు, ఉరి వేసుకొని చనిపోయిన విషయంలో అలాగే కూడా మృతుడు, వారిని నా కొడుకుకు పట్టిన గతే మీకు కూడా పడుతుందని అనడంతో విషయాలనన్నింటిని మనసులో పెట్టుకొని జీర్ల చిన్న మల్లయ్య ను ఎలాగైనా చంపి వేద్దాం అని మల్లయ్య ను చంపాలని ఉద్దేశంతో పథకం ప్రకారం తేదీ 19.07.2024 న మధ్యాహ్న సమయంలో మల్లన్న గుట్ట దగ్గరలోని మిషన్ భగీరథ వెనుక భాగంలో పై ముగ్గురు జీర్ల చిన్న మల్లయ్య ను కలిసి హత్య చేసి ఎవరికి అనుమానం రాకుండా అక్కడే ఉన్నా ఇంకుడు గుంతలో పూడ్చి పెట్టారు.తేదీ 24.7.2024 నాడు పై ముగ్గురు వ్యక్తులు కలసి బీరయ్య బైక్ పైన కామారెడ్డి వైపు వెళుతుండగా సదాశివనగర్ పోలీసు కుప్రియాల్ గ్రామ రోడ్డు దగ్గరలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురిని పట్టుకొని విచారించగా వారు చేసిన నేరము స్వచ్ఛందంగా ఒప్పుకున్నారు, అలాగే మృతుని చంపిన తర్వాత మృతుని దగ్గర ఉన్నటువంటి మొబైల్, రెండు సిమ్ కార్డులు, అలాగే మృతున్ని చంపడానికి ఉపయోగించినటువంటి వస్తువులు అయినా గొడ్డలి, గడ్డపార, పారా,కట్టెలను పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. గురువారం తేదీ 25.07.2024 న అరెస్టు కామారెడ్డి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా %ూా%1.దొండాది సుమన్ %ూ/శీ%: శ్రీనివాస్, వయసు: 22 సంవత్సరాలు, కులం:కుర్మ వృత్తి :గొర్ల కాపరి, నివాసం: అడ్లూర్ యేల్లారెడ్డి గ్రామము, సదాశివనగర్ మండలము, కామారెడ్డి జిల్లా %ూా%2.జోగు బీరయ్య %ూ/శీ%: శివ మల్లయ్య , వయసు: 27 సంవత్సరాలు, కులం:కుర్మా వృత్తి గొర్ల కాపరి, నివాసం: అడ్లూర్ యేల్లారెడ్డి మం,సదాశివనగర్ మండల్, కామారెడ్డి జిల్లా %ూా%3. కందూరి పెద్ద సాయిలు తండ్రి సాయిలు వయస్సు : 48 సం// లు, కులం: కూర్మ, వృతి : మేకలు మేపుట నివాసం అడ్లూర్ యెల్లారెడ్డి గ్రామం సదాశివనగర్ మండలం. నిందితులను రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. తేదీ 25.07.2024 నాడు %జతీ. అశీ 199/2024 ఖ/ం 103(1),238 =/ఓ 3(5) దీబీూ% లో అరెస్ట్ చేసి కెసూ చెదనలో ఎల్లారెడ్డి డి.ఎస్.పి ఆదేశాల మేరకు సిఐ సదాశివనగర్, స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు వేగంగా చేసి కేసు చేదించారు. కేసును చకచక్యంగా వ్యవహరించి కేసు చేద నలో పాలుపంచుకొన్న టీమ్ సభ్యులు సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్ , ఎస్సై సదాశివనగర్, ఎస్సై తాడ్వాయి , %ూజ%'737-రవి %ూా% నగర్ %ూా, ్రాజ%-2499 సాయి గాంధారి %ూా , ఎజూ%-1627-అశోక్, %ూజూ%-2125 జానకిరాము- %ూా% తాడ్వాయి, పిసి-2291 ఇర్ఫాన్, %ూజ%-2501, హమీద్, పిసి-2638 ఇబ్బందిని జిల్లా ఎస్పీ సింధు శర్మ అభినందించారు.ఈ సందర్భంలో యెల్లారెడ్డి డి.ఎస్.పి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో సిసి కెమెరాలు చాలావరకు ఏర్పాటు చేయడం జరిగిందాని, నిరంతరం నిఘా, గస్తీ ఏర్పాటు, ఘస్తీలో హైవే మొబైల్ పెట్రోలింగ్, ఆయుదాలతో కూడిన పెట్రోలింగ్ ఏర్పాటు చేయడమైనదని, ఎవరైనా ఎటువంటి నేరాలకు పాల్పడిన వారిని అరెస్టు చెసి కోర్ట్ లో శిక్ష పడేలా చేస్తామని హెచ్చరించారు.

## మోడల్ పాఠశాల ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి

– ప్లకార్డులతో నిరసన తెలిపిన ఉపాధ్యాయుల



**నాగిరెడ్డిపేట్, జులై 25 (ప్రజాజ్యోతి)** మోడల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు చేపట్టాలని గురువారం మోడల్ పాఠశాల ఆవరణలోఉపాధ్యాయులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా స్ధానచలనం లేకుండా ఒకే స్కూల్లో విధులు నిర్వహిస్తున్నమని తమను వెంటనే బదిలీలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో కూడా తమను బదిలీ చేయాలని చాల సార్లు కోరామని అయిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ ఆవేదనను అర్థం చేసుకుని బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గురవమ్మకు అంత్యక్రియలు నిర్వహించిన గ్రామస్తులు



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై** 25 : రెంజల్ మండలంలోని కూనేపల్లి గ్రామంలో గురువమ్మ మృతి చెందడంతో ఆమె అంత్యక్రియలను గ్రామస్తులు నిర్వహించారు. గ్రామస్తుల సమాచారం మేరకు గురువమ్మ గతంలో 1976లో గ్రామానికి వచ్చి అప్పటినుండి ఇప్పటివరకు గ్రామంలోని శివాలయంలో పూజలు నిర్వహిస్తూ ఉండేదని తెలిపారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందడంతో ఆమె అంత్యక్రియలకు గ్రామస్తులు ముందుకు వచ్చి దహన సంస్కరణలను గ్రామ శివారులో వైకుంఠధామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాకులు, గ్రామ పెద్దలు, భజన భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పనులను పరిశీలించిన ఎంపీడీవో



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 25 :** జూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్నటువంటి పనులను ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. గురువారం రెంజల్ మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి జరుగుతున్నటువంటి పనులపై స్థానిక ఉపాధ్యాయులతో మరియు కాంట్రాక్టర్ తో ఆయన మాట్లాడారు. పనులను పూర్తిస్థాయిలో త్వరగా పూర్తిచేయరన్నారు. దూపల్లెలోని గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించారు. కూనేపల్లి గ్రామంలో చేపడుతున్నటువంటి సనిటేషన్ పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఆయన వెంట ఏ ఈ, పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన డీఎల్‌పిఓ మధుకర్



**బోధన్,జూలై 25(ప్రజా జ్యోతి) :** నూతనంగా డీ ఎల్ పి ఓ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మధుకర్ గురువారం బోధన్ మండలంలోని ఆమ్దాపూర్,ఊటుపల్లి,రాజీవ్ నగర్ తాండ గ్రామాల్లో పర్యటించారు.వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.గ్రామాల్లో ముళ్ళ పొదలను,బురద గుంటలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఊట్పల్లి కార్యదర్శి సుభాష్ రెడ్డి అందాపూర్ కార్యదర్శి రంజిత్ కుమార్ రాజీవ్ నగర్ తండా కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌ను పరిశీలించిన డీఎల్పీఓ



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 25** ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ ను డిఎల్పీఓ శ్రీనివాస్ గురువారం పరిశీలించడం జరిగింది.మండలంలోని చిక్లి గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం పల్లె పకృతి వనం,ఇంకుడు గుంతలు,నర్సరీ,కంపోస్టు షెడ్,అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించడం జరిగింది.అలాగే గ్రామంలో ప్రతి రోజూ శానిటేషన్ నిరంతరం జరగాలని,గ్రామాన్ని ఎల్లప్పుడూ పచ్చదనం, పరిశుభ్రతంగా ఉంచాలని గ్రామ ప్రజల జీవన ప్రమణ పెంపుకై కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్,కరోబారి సాయిలు,ఉన్నారు.

# డబుల్ బెడ్ రూం లలో సమస్యలు పరిష్కరిస్తా

* త్వరలోనే సిసి రోడ్డు నిర్మాణం
* అకామ్ సంస్థ ద్వారా మంచినీటిని అందించడం సంతోషం
* ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ ప్రజాజ్యోతి : జూలై 25,** త్వరలోనే మెదక్ పట్టణంలోని పిల్లి కొట్టాల్ డబుల్ బెడ్ రూం కాలనీ యందు సిసి రోడ్డు నిర్మాణం చేపడ్తానని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం ఆటోమెటిక్ క్లోరినేషన్ ఆన్ లైన్ మానటరింగ్, మున్సిపల్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన సురక్షితమైన త్రాగునీటి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం నందు త్వరలోనే సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడ్తామని ఆయన హామీనిచ్చారు. డబుల్ బెడ్ రూం లలో నివసించే వారి సమస్యలను త్వరలోనే తీర్చుతానని ఆయన అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిస్తున్న అకామ్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ లు ఆవారి శేఖర్, దాయర లింగం, మేడి మధుసూదన్, లక్ష్మినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, జీవన్ రావ్, మందుగుల గంగాధర్, పరుశురాం, బాని, సంతోష్, రాగి అశోక్, గోదల సాయి, నరేష్, సమీ, ఎస్.డి. క్రిష్ణ, లక్ష్మణ్, నాగరాజు, అమీర్, మన్నె సుదర్శన్, దుర్గప్రసాద్, పోచేందర్, సంగమేశ్వర్, అశోక్, ఆన్ మోల్ సంస్థ ప్రతినిధులతో పాటు మున్సిపల్ కమీషనర్ జాకనీశ్రీరాం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు సైన్ బోర్డుపై ఉర్దూలో రాయాలి

* టియుడబ్ల్యుజెయుడిమాండ్



**మెదక్ ప్రజాజ్యోతి : జూలై 25,** ఆర్టీసీ బస్ సైన్ బోర్డ్స్ పై ఉర్దూలో కూడా రాయాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కి టి.యు. డబ్ల్యూ.జే.యు. డిమాండ్ చేశారు.మెదక్ డిపోకు చెందిన బస్సుల రూట్ల యొక్క సైన్ బోర్డులు కేవలం తెలుగులో ఉన్నందున ముస్లిం మైనారిటీ విద్యార్థులు మహిళలు చాలా ఇబ్బందులకు ఎదుర్కోవాల్సి వస్తుంది అందువలన తెలుగుతో సహా ఉర్దూలో కూడా ఉన్నట్లయితే వారికి ఏ బస్సు ఎక్కడ వెళ్తుంది అని స్పష్టంగా అర్థం మౌవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉర్దూ రెండవ అధికార భాషగా ఉన్న ఆర్టీసీ బస్సుల మీద ఉర్దూలో వ్రాయక పోవడం చాలా విచారకరం సైన్ బోర్డులను ఉర్దూలో వ్రాపియగలరని తమరితో మనవి చేస్తున్నాము టీయూడబ్ల్యూజేయు నాయకులు మహమ్మద్ ఇంతియాజుద్దీన్ మొహమ్మద్ యూసుఫ్ అలీ ఒక ప్రకటనలు తెలిపారు. గతంలో పలుమార్లు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం లో ఉర్దూలో బోర్డుల గురించి ఫిర్యాదు చేసిన గతంలోపట్టించుకోలేదు తమరు చర్యలు తీసుకొని ఉర్దూలో ఉండే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు ..

# 161వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

* ప్రఘాడ సానుభూతి ప్రకటించిన మంత్రి దామోదర



**అందోల్, జూలై25 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కంది దగ్గరలోని తునికిళ్ల తాండ వద్ద 161వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో పుల్కల్ మండలానికి చెందిన ముగ్గురు యువకులు మృతి చెందిన సంఘటనతో మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందోల్ నియోజకవర్గంలోని పుల్కల్ మం డలం గంగోజుపేటకు చెందిన సందీప్, నవీన్, గొంగులూరు గ్రామా నికి చెందిన అభిషేక్‌లు కంది అక్షయపాత్రలో పనిచేస్తున్నటువంటి ముగ్గురు యువకులు బైక్ పై డ్యూటీకి వెళుతున్న క్రమంలో వర్షం కారణంగా బైక్ అదుపుతప్పి లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో ము గ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసు కున్న మంత్రి దామోదర మృతుల కుటుంబీకులకు తన ప్రఘాడ సానుభూతి తెలిపారు. యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమ న్నారు. మృతి చెందిన యువకులకు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే పోస్టుమార్టం నిర్వహించాలని ఆస్పత్రి సూపరిండెంట్ గారిని ఆదేశించారు. ప్రభుత్వ పరంగా వారి కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమం పెద్ద పెద్ద పిటాపై హార్షము



**జహీరాబాద్, జులై 25(ప్రజా జ్యోతి న్యూస్):** బడ్జెట్ లలోఎస్సీ సంక్షే మనికి నిధులు కేటాయించడం ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షలు రాంపూర్ ప్రకాష్ హార్షము వ్యక్తంచేసారు. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గురువారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన పూర్తి స్థాయి వార్షిక (2024 - 25) బడ్జెట్ మొత్తం రూ. 2,91,191 కోట్లు.ఎస్సీ సంక్షేమ శాఖకు 33124 కోట్లు కేటాయించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజా నరసింహ, వైద్య ఆరోగ్య శాఖ మరియు సహచర మంత్రి మండలి కి ప్రత్యేక ధన్య వాదలు తెలిపారు.

# రుణమాఫీ ప్రక్రియ సజావుగా సాగేందుకు సత్వర చర్యలు చేపట్టాం

* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు



**మెదక్ ప్రజాజ్యోతి :జులై- 25 ,** ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్ర వేశపెట్టి నటువంటి రుణమాఫీ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అ న్నారు.గురువారం రామాయంపేటలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి రుణమాఫీ ప్రక్రియ,అమలు విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రుణమాఫీ ప్రక్రియలో భాగంగా ఎంత మందికి రుణాలు మంజూరైనవి, మంజూరైన రుణాలలో మళ్ళీ ఎంతమంది రెన్యువల్ చేసుకున్నారు, ఎంతమందికి రుణాలు తిరిగి మంజూరు చేశారు. వంటి విషయాలను బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రుణమాఫీ కి సంబంధించి రైతులకు కలిగేటువంటి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని,రైతులకు రుణ మాఫీ సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు స్వీకరించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా రుణమాఫీ ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, సకాలంలో రుణాలు అందుతున్నయ, బ్యాంకు అధికారుల నుండి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయావరి నాట్లు పడుతున్నాయా రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయా వంటి విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.వ్యవసాయ శాఖ మరియు సహకార శాఖ బ్యాంకు అధికారులతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగవంతంగా రుణమాఫీ ప్రక్రియ జరిగేందుకు పంట రుణాలను త్వరితగతిన రెన్యువల్ చేసేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ అన్నారు. రైతులకు రుణమాఫీ సంబంధించి ఎలాంటి సందేహాలు సమస్యలు ఉన్న నేరుగా వ్యవసాయ శాఖ మరియు బ్యాంకు అధికారులను సంప్రదించాలని చెప్పారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీకి సంబంధించిన డబ్బులు వారి అకౌంట్లో జమ చేయబడుతాయని రైతుకు ఎలాంటి సందేహాలు ఉన్న వారి ఆధార్ వివరాలు తెలియజేసి వ్యవసాయ శాఖ ద్వారారా పొందించినటువంటి రుణమాఫీ వెబ్సైట్ నందు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా తెలుసుకోవచ్చని రైతులకు సూచించారు.రామయంపేట మండల వ్యాప్తంగా మొదటి విడతగా లక్ష రూపాయలు లోపు వంట రుణం కలిగిన రైతులు మండల వ్యాప్తంగా 2613 మంది రైతులకు గాను వివిధ బ్యాంకుల ద్వారా 13.61కోట్ల రూపాయలు విడుదల చేయగా అందులో 2599 మంది రైతుల ఖాతాల్లో 13.57 కోట్ల రూపాయలు జమ చేయబడినవి అన్నారు. వివిధ సాంకేతిక కారణాలవల్ల 14 మంది రైతులకు సంబంధించి 0.04కోట్ల రూపాయలు జమ కావాల్సి ఉందని వివరించారు.జిల్లావ్యాప్తంగా మొదటి విడతగా లక్ష రూపాయలు లోపు పంట రుణం కలిగిన రైతులు జిల్లా వ్యాప్తంగా 47 978 మంది రైతులకు గాను వివిధ బ్యాంకుల ద్వారా 238.81 కోట్ల రూపాయలు విడుదల చేయగా అందులో 47611 మంది రైతుల ఖాతాల్లో 237.5 కోట్ల రూపాయలు జమ చేయబడినవి పేర్కొన్నారు.వివిధ సాంకేతిక కారణాలవల్ల 362 మంది రైతులకు సంబంధించి 1.3 కోట్ల రూపాయలు జమ కావాల్సి ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ నారాయణ బ్యాంకు మేనేజర్ నందకిషోర్ తో పాటుగా వ్యవసాయ విస్తరణ అధికారి రాజు మరియు బ్యాంకు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు సమర్థవంతంగా ఎదుర్కోవాలి



పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు

* రోగులకు మెరుగైన సేవలు. అందించాలి
* ప్రజా ఆరోగ్య రక్షణ పై వైద్య శిబిరాల ద్వారా నివారణ మార్గాలు అన్వేషించాలి.
* ఇంటింట సర్వే ద్వారా జ్వర పీడితులను గుర్తించి చికిత్సలు అందిస్తున్నాం.
* వైద్యాధికారులు తమ కర్తవ్యం బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారు
* పరిసరాల పరిశుభ్రతపై పగడ్బందీగా చర్యలు
* సుతార్ పల్లి లో వైద్య శిబిరాన్ని

**మెదక్ ప్రజాజ్యోతి,జూలై 25:** సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సమాయత్తమై పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.గురువారం రామాయంపేట మండలం సుతార్ పల్లి లో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణపేట మండలంలో ప్రజలు సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యాధికారులతో చికిత్సలు అందించడం జరుగుతుందని ప్రజలు ఎవరు అదే రేపడవద్దని చెప్పారు జ్వరాలు బారిన పడే ప్రజలకు రక్త నమూనాలను సేకరించి టెస్టుల ద్వారా వ్యాధుల నిర్ధారణకు వచ్చి తద్వారా చర్యలు చేపడతామని అన్నారు.రామాయంపేటమండలంలో ప్రజలకు టైఫాయిడ్ ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తెలుసుకున్నట్లు చెప్పారు. వాటర్ శాంపిల్స్ కూడా తీసుకుని టెస్ట్ కు పంపించడం జరిగిందనిచెప్పారు.శుక్రవారం జిల్లాలో ఫ్రైడే ఫ్రైడే చేపడుతున్నట్లు వివరించారు శనివారం ప్రత్యేక గ్రామసభ శానిటేషన్ పై నిర్వహిస్తున్నట్లు చెప్పారు అన్ని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు ఫ్రైడే రైడేలో పాల్గొనాలని వివరించారు.జి ల్లాలో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి సారించాలని నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని చేతులు సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని ప్రభుత్వ యంత్రాంగం తరపున సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను రక్షించడానికి పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు జ్వర పీడితులు ఇంటింటా సర్వేలో భాగంగా ఆశ, ఏఎన్ఎం ,మెడికల్ ఆఫీసర్ సమన్వయంతో నిర్వహిస్తున్నామన్నారు.ప్రజల రక్త నమూనాల ద్వారా వ్యాధుల తీవ్రతను బట్టి జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేసి చికిత్సలు అందిస్తామన్నారు.జిల్లాలో డెంగ్యూ కేసులు తక్కువగా ఉన్నాయని, దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వానికి మెడికల్ సిబ్బందికి పంచాయతీ అధికారులకు ప్రజలు సహకారం అందించాలన్నారు .ప్లేట్లెట్స్ తగ్గితే డెంగ్యూ అని ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని ప్రజారోగ్య రక్షణ పై వైద్య ఆరోగ్యశాఖ శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి శ్రీరామ్ సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ అభివృద్ధికి కాంగ్రెస్ ఇచ్చిన నిదులెన్ని?

* నిజాం షుగర్ ఫ్యాక్టరి పునర్ ప్రారంభం ఏమైంది..?
* జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆగ్రహం
* బిజెపి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**మెదక్ ప్రజాజ్యోతి : జూలై 25:** మెదక్ జిల్లా అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించిందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ప్రశ్నించారు.మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో తెలంగాణ ప్రజలకు గాడిద గుడ్డు మెదక్ ప్రజలకు గుండు సున్న నిధులు కేటాయించారని హేళన చేశారు. పట్టణం అభివృద్ధి చేయడానికి కేటాయిస్తానన్న నిధులు ఎక్కడని ప్రశ్నించారు.నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని ఎన్నికలలో ఇచ్చిన హామీల సంగతే మర్చిపోయారని ఆరోపించారు.మెదక్ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, ఏడుపాయల వన దుర్గ మాత దేవస్థానాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్న మాటలు ఏమయ్యాయని నిలదీశారు.పోచారం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానన్న మాటలు విస్మరించారా అని గుర్తు చేశారు.మెదక్ జిల్లా పై రేవంత్ రెడ్డికి చిన్నచూపు తప్పా అభివృద్ధి బాట లేదని వాపోయారు .మెదక్ రింగ్ రోడ్డుకు నిధులు, మంజీరా ఎత్తిపోతలకు కోమటూరు చెరువు, గుండు వాగు కు ఎన్ని నిధులు ఇచ్చారని పేర్కొన్నారు.నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునప్రారంభంకు మంజూరు చేస్తామని చెప్పిన నిధులు ఏవని ఆగ్రహం వ్యక్తం చేశారు.మెదక్ సర్వీస్ రోడ్లకు మోక్షం కలిగేనా అంటూ నిరసన తెలిపారు.మెదక్ కూడలిలా సుందరీకరణకు నిధులు ఎక్కడ..? మెదక్ రింగురోడ్ ఎక్కడ అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మెదకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యేన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, ప్రభాకర్,రంజిత్ రెడ్డి, రాములు, సత్యనారాయణ , శ్రీనివాస్, చంద్రశేఖర్ , రాములు, చైతన్య, కుమార్, శివ , వంశీ, రాహుల్, విట్టల్ , సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలకు పెద్ద పీట తెలంగాణ బడ్జెట్



మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**నర్సాపూర్ జులై 24 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖమాత్యులు మల్లు భట్టీ విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేల ఆరు గ్యారంటీలకు అభయ హస్తం తెలంగాణ బడ్జెట్ అని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొసం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని రంగాల అభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి, ఉపయోగపడే విధంగా పూర్తి సమతుల్యతతో ఉందని రాష్ట్ర ఆదాయ వనరులకు, అవసరాలకు, ప్రభుత్వ లక్ష్యాలకు నడుమ సమన్వయాన్ని బడ్జెట్ కూర్పు సాధించింది. వ్యవసాయ రంగానికి అత్యధిక నిధులు ప్రతిపాదించడం సంతోషకరామని వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ఏకంగా 72,659 కోట్లు కేటాయించిందన్నారు. అలాగే రూ. 2 లక్షల రుణమాఫీ పథకానికి సైతం మరో 31,000 కోట్లు ప్రతిపాదించింది. ఆ తర్వాత ప్రాధాన్యంగా విద్య, వైద్యం, ఎస్సీ, ఎస్టీ బీసీ, సంక్షేమం, నీటి పారుదల రంగాలకు పెద్దమొత్తంలో కేటాయింపులు ఉన్నయాని కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు భరోసా కల్పిస్తూ ఆయా పథకాలకు కేటాయింపులు చేసిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంసంక్షేమ అభివృద్ధికి సమభాగంలో నిధులు వెచ్చిస్తూ మేలు కలయికతో ముందుకు తీసుకువెళ్తున్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం వారికి అందించే ప్రోత్సాహకాల వల్ల మహిళలు ఆర్థిక పరిపుష్టితో ఆర్థిక సాధికారత సాధించి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.ప్రస్తుతం గ్రామాల్లో భూమి లేని రైతులు రోజువారీ కూలీలుగా పనిచేస్తూ వారికి ఆర్థిక సాయం అందించేందుకు తమ ప్రభుత్వం అర్హులైన భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఏటా రూ.12,000 ఆర్థిక సాయం అందించేందుకు కొత్త కార్యక్రమాన్ని ఈ ఏడాది ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తాం

* అందోల్ బిజెపి మండల అధ్యక్షులు శివచందర్

**అందోల్, జూలై25 (ప్రజాజ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేసి మెజారిటీ స్థానాలు సాధిస్తాం అని బిజెపి మండల అధ్యక్షులు శివచందర్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు విషయంలో సన్నాయి నొక్కులు నొక్కుతుందని ఎద్దేవా చేసారు. రైతు బందు ఆపి రుణ మాఫీ చేయడం సబబు కాదన్నారు. రైతులు వర్షాకాలానికి సంబందించిన పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో రైతులకు పెట్టుబడి కొరకు అందించే రైతు బందు ఆపి రుణ మాఫీ చేయడం విడ్డూరంగా ఉందని ఈ చర్య ఏమాత్రం సహేతుకం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు చెప్పేది కొండంత చేసేది గోరంత అన్న చందంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి 6మాసాలు గడిచినా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎదుర్కొని మెజారిటీ స్థానాలు దక్కించుకుంటామని అన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం, మాజీ మండల అధ్యక్షులు మహేందర్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఖలీల్, సీనియర్ నాయకులు భూమయ్య, నర్సింలు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినతి పత్రం అందజేత

**చిన్నకోడూర్ , జులై 25( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి యువజన విభాగల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిరసనగా. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి, బిఆర్ఎస్ వై ఆధ్వర్యంలో అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుజ్జ రాజు, గుండెవెల్లి వేణు మాట్లాడుతూ ఈ నెల 23 న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్కరూపాయికూడాకే టాయించకపోవడంసిగ్గుచేటుఅన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంటుకు 8 మంది బీజేపీ ఎంపీలు,8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి కూడా ఏం లాభం లేదని, తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా కనీసం రెండు రూపాయలు నిధులు కూడా తెలంగాణకు తేలేకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.గతంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మోడీ బడేభాయ్, నేను చోటే బాయ్ అని వత్తాసు పలికి మోడీతో మాకు మంచి దోస్తాన్ ఉంటుంది. అని రేవంత్ రెడ్డి మాట్లాడారు ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదు పార్లమెంటులో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం చేయలేక పోతున్నారనివాపోయారు. ఇప్పటికైనా తెలంగాణ నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న ఎంపీలు తెలంగాణ గలాన్ని తెలంగాణ గొంతును వినిపించాలి.నిన్న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని చెప్పారు. గతంలో ఇదే రేవంత్ రెడ్డి. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తే కెసిఆర్ మోడీ కుమ్మక్కై రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని ఇదే రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఇప్పుడు మేము సవాల్ విసురుతున్నాం నీతి ఆయోగ్ సమావేశానికి రేవంత్ రెడ్డి వెళ్లి తెలంగాణకు నిధులు కేటాయించాలని ప్రధాని మోడీ ని నిలదీయాలని రేవంత్ రెడ్డి కి తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి, బిఆర్ఎస్ వై నాయకులు కోలన్ రఘు, మన్నే ఆనంద్, కామ శ్రీను,చెట్టుపల్లి భాను చందర్,పడిగే లింగం, రాజశేఖర్ రెడ్డి, రాజిరెడ్డి,సాయి కుమార్ , మహేష్, రామకృష్ణ, అనిల్, బెజ్జంకి తిరుపతి, సాయి, జానకి చందు, పాల్గొన్నారు.



# మౌలాలిలో వీధికుక్కల వీరంగం

## గల్లీలలో గుంపులు గుంపులుగా శునకాల సంచారం

## రెచ్చిపోతున్న వీధి కుక్కలతో జనం బెంబేలు.. వీధి కుక్కలను ఏరివేయాలని స్థానికుల వినతి

మౌలాలి,జూలై 25,(ప్రజాజ్యోతి):
మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మౌలాలి, వినాయక్ నగర్ డివిజన్ లలోవీధి కుక్కల బెడద జనాన్ని పరేషాన్ చేస్తోంది. రాత్రి , పగలు అనే తేడా లేకుండా ఇంటి ముందే వీధి కుక్కలు తిష్ట వేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా పలు మురికి వాడలు, కాలనీల్లో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఇంట్లో నుంచి బయటకు వస్తే చాలు, ఏ మూల నుంచి వచ్చి దాడి చేస్తాయో అర్థం కాని పరిస్థితి నెలకొందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇళ్ళ లో నుంచి చిన్నారులను బయటకు పంపాలంటే భయం వేస్తుందని ఏ కుక్క తమ చిన్నారిపై పడి గాయపరుస్తుందోనని తల్లి దండ్రులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఒంటరిగా చిన్నపిల్లలు కనిపిస్తే



చాలువీధి శునకాలు.. ఒక్కసారిగా దాడి చేయడానికి వస్తున్నాయని,దీంతో ఒంటరిగా బయటికి రావడానికి జంకుతున్నారు. వీధుల్లో ఇళ్ళ మధ్యనే వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండంతో సమీపానే ఉన్న పాఠశాలలకు తీసుకుని వెళ్ళేటప్పుడు, పాఠశాలలు వదలిన తర్వాత తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో తాము చిన్నారులకు తోడుగా ఉంటున్నా, వీధి కుక్కలు గుర్రుగా చూస్తూ పెద్దవారిపై కూడా మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటేవాహనాలలో పిల్లలను తీసుకుని వెళుతుంటే కూడాతమను వెంటాడుతున్నాయని వాహన చోదకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక పాదచారుల బాధలు చెప్పనక్కర్లేదు. అంతే కాదు ఇంటి ముంగిటనే వీధికుక్కలు తిష్టవేసి పరిసర ప్రాంతాలను దుర్గంధం చేస్తుండడంతో ఇళ్ల యజమానులు ఇబ్బందులు పడుతున్నారు.

పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఈ కుక్కల గుంపుతో తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. అధిక శాతం కాలనీల్లో వీధి శునకాలుగుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. పాత మౌలాలి, మౌలాలి దర్గా , సాధుల్లానగర్, షఫీ నగర్ , భరత్ నగర్, సఫిల్ గూడ, సంతోషిమానగర్ ,వినాయక్ నగర్, దీన్ దయాళ్ నగర్, కాకతీయనగర్, సాయినాథా పురం, వెంకటేశ్వర నగర్, గణేశ్ నగర్,గాంధీ నగర్, చందాబాగ్ ,ఎస్ పీనగర్, కస్తూరీబానగర్, జవహర్ నగర్, హనుమాన్ నగర్, ఉల్ఫత్ నగర్, ఆర్టీసీ కాలనీ తదితర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా వీధి కుక్కలు సంచారం అధికంగా కనిపిస్తుంది. ఈ కాలనీ పరిసరాలలోనే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అధికంగా ఉన్నాయి. దీంతో స్థానికులకు ప్రతి రోజు ఈ మార్గాలలో రాకపోకలు తప్పడం లేదు. జనావాసాల నడుమ వీధి కుక్కల సంచారంతో పాటు, ఈ పరిసరాలలో మాంసం విక్రయించే దుకాణాలు అధికంగా ఉండటంతో ఖాళీ స్థలాలో పారబోస్తున్న మాంసం వ్యర్థాల రుచి మరిగిన వీధి కుక్కలు ఇక్కడే తిష్ట వేస్తున్నాయని,అవి దొరకని పక్షంలో దాడి చేస్తుంటాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా మాంసం విక్రయాలు జరిగే ప్రాంతాల్లో ఇవి పోట్లాడుకుంటూ వాహన చోదకులు,పాదచారులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. మౌలాలి గుట్ట, సాధుల్లానగర్, భరత్ నగర్ లలో వీధి కుక్కలు ఇళ్ల అరుగులపైన, పాత ఇళ్లపైన నిద్రిస్తూ, మల, మూత్ర విసర్జన చేస్తుండడం తో దుర్గంధం భరించలేకపోతు న్నామని స్థానికులు లబోదిబోమంటున్నారు. పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోందని వారంటున్నారు. అలాగే శునకాలు రోడ్డుపై ఒంటరిగా వెళ్తున్న పాదచారులు, ద్విచక్ర వాహనదారుల వెంట పడుతుండడంతో పాటుగా సడన్ గా రోడ్ దాటడానికి పరుగుల తీస్తూ రావడంతో వేగం అదుపు తప్పి వారు



కిందపడి గాయాల పాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా సాధుల్లానగర్, భరత్ నగర్ , మౌలాలి గుట్ట పరిసరాలలోని ఇళ్ళలోకి చొరబడి మరీ చిన్నారులను తీవ్రంగా గాయ పరిచిన సంఘటనలు గతంలో కోకొల్లలుగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితే ఇతర కాలనీల ప్రజలకు ఎదురవుతోంది. అప్రమత్తంగా లేకపోతే కుక్కకాటుకు గురయ్యే పరిస్థితి నెలకొందని, ఈ సమస్యపై పలుమార్లు మల్కాజిగిరి సర్కిల్ అధికారులకు, ప్రజాప్రతి నిధుల దృష్టికి తీసుకెళ్లినా ఏ ప్రయోజనం లేకుండా పోతుందని స్థానికులు చెబుతున్నారు. డాగ్ క్యాచర్ కు ఫోన్ నెంబర్ కు సమాచారం ఇస్తే ఎప్పుడైనా వారు వచ్చి, కొన్ని శునకాలను పట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలించినా, అవి తిరిగి వస్తున్నాయని స్థానికులు వాపోయారు. ఇదిలా ఉంటే వీధి కుక్కల సంతతి కూడా ప్రతి యేటా పెరిగి పోతుందని, గతంలో ఓ గల్లీలో 5, 6 వీధి కుక్కలు ఉంటే , ప్రస్తుతం ఓ వీధికి సుమారు 20 వరకు ఉంటున్నాయని స్థానిక మహిళలు చెబుతున్నారు. తాము ఫిర్యాదు చేసినప్పుడు డాగ్ స్క్వాడ్ వచ్చి తాత్కాలికంగా ఈ సమస్యను పరిష్కరించినా, తిరిగి వీటిని తమ కాలనీ పరిసరాలలో వదలి వేయడంతో సమస్య మొదటికి వస్తుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా వీధి కుక్కల బెడద నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వీధి కుక్కలు ఇళ్లల్లోకి వస్తున్నాయి: షేక్ జాన్ బీ, భరత్ నగర్, మౌలాలి

భరత్ నగర్ లో వీధి కుక్కలు బెడద తీవ్రంగా ఉంది.



చిన్న పిల్లలు రోడ్డున వెళుతుంటే వెంట పడుతున్నాయి. మీదకు వచ్చి కరుస్తున్నాయి. ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి.అయినా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. బడికి గాని లేదా ఇంటి బయట ఆడుకోవడానికి పిల్లల్ని ఒక్కరిని పంపించాలంటే చాలా భయం వేస్తోంది. పిల్లల వెంట పెద్ద వాళ్ళు తోడుగా వెళుతున్నా కుక్కలు వెంటాడుతున్నాయి. మీద మీదకు ఉరికి వస్తున్నాయి. ఒక్కోసారి పెద్దోళ్ళ మీద పడి గాయపరుస్తున్నాయి. ఇకనైనా వీధికుక్కలను ఏరి వేసి వీటి బారి నుంచి చిన్నారులను కాపాడాలి.

## సారు మాకు న్యాయం చేయండిషెూ బాధితులు మ్నెర

మోమినిపేట జూలై 25 (ప్రజా జ్యోతి)
మోమిన్ పేట మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామానికి చెందిన సర్వే నంబర్ 149 లోని 4ఎకరాల 6 గుంటల భూమిని కుతుబుద్దీన్ అలీ ఖాన్ పేరు నా ఉన్న భూమిని ఫయాజునిస బేగం కు జిపిఏ చేయగా 1965 లో అదే గ్రామానికి చెందిన కర్రోల లింగయ్య 4 ఎకరాల 6 గుంటల భూమినికొనుగోలు చేశారు. అట్టి భూమికి సంబంధించిన డాక్యుమెంటేషన్ ఉర్దూలోహెూయించుకోవడం గ్రామ పెద్దల సమక్షంలో



జరిగింది. కానీ కొనుగోలుదారులు, విక్రయదారులు చనిపోవడం జరిగింది.అప్పటినుండి ఇప్పటివరకు లింగయ్య కుటుంబ సభ్యులు కబ్జాలోనే కొనసాగుతున్నారు. ఇట్టి భూమిని నగరానికి చెందిన కొందరు వ్యక్తులుఇట్టి భూమిపై కన్ను వేసి ఈ భూమి మేము కొనుగోలు చేశాము మాది అని కబ్జాదారుల మైన కర్రోళ్ల సత్యమ్మ, కర్రెల్ల నర్సింలు, ఎసమ్మ, పార్వతమ్మ,బాలమణి, వెంకటయ్యల పైన ఈ భూమి మాది అని దౌర్జన్యం చేసి మేము ఇచ్చినంత డబ్బులు తీసుకొని ఈ భూమిని వదిలిపెట్టండి అని బెదిరింపులకు పాల్పడుతున్నారు. వీరి నుండి మాకు ప్రాణాలకు ముప్పు ఉంది. మా భూమి కి సంబంధించిన పాసు బుక్కులు ఇవ్వాలని అనేకసార్లు జిల్లా కలెక్టర్ కు తాసిల్దారులకు పలుమార్లుహెూయం చేయండి అని కాళ్ళ చెప్పుల అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగిన న్యాయం జరగడం లేదు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు నిరుపేదలను అర్థం చేసుకొని మా జీవనాధారమైన భూమిని మాకు ఇప్పించి మాకు న్యాయము చేయగలరని కోరుతున్నారు.ఇట్టి విషయమై గురువారం ప్రజా దర్బార్ న్యూస్ తో దేవరంపల్లి గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ వివరించారు.

## సియం రిలీఫ్ పండ్ చెక్కుల పంపిణీ.

### కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు మన్నె శంకర్

మోమిన్ పేట జూలై 25 (ప్రజా జ్యోతి)
సీఎం రిలీఫ్ ఫండ్ పేదల ఆరోగ్యానికి హార్దిక భరోసా కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు మన్నె శంకర్ పేర్కొన్నారు.గురువారంహెూమోమిన్ పేట మండల కేంద్రంలో వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన 15 చెక్కులను 5 లక్షల రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో



చేరేవారికి ఈ యొక్క సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానోహెూరోసా కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, సురేందర్, వెంకటయ్య, ఏరాజ్ పాష, సోమారపు రవి, సంగన్న,మల్లారెడ్డి, బాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, సామేల్, కృష్ణ, కృష్ణ రెడ్డి, మహేందర్ చారి, బాబ,మ్మెజిన్,నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## రైతు బీమా రెన్యువల్ కు ఐదు రోజులు మాత్రమే గడువు: ఎఓ జయశంకర్

మ్మెమిన్ పేట జూలై 25 (ప్రజా జ్యోతి)
గతంలో భీమా చేసుకున్నవారు ఏమైనా మార్పులు చేయాలనుకుంటే ఈ నెల 30 వరకు అవకాశం ఉందని అలాగే కొత్తగా పట్టాపాస్ పుస్తకాలు పొందిన రైతులు ఆగస్టు 5వ తేదీ లోగా బీమాకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి జయశంకర్ తెలిపారు. గురువారం ప్రజా జ్యోతి న్యూస్ తో మాట్లాడుతూ కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు పట్టాదారు పాస్ బుక్ జూన్ 28 2024 లోపు వచ్చి ఉండాలి లేదా తహసిల్దార్





డిజిటల్ సంతకంతో కూడిన డీఎస్ పేపర్ ఉండాలన్నారు. ఆధార్ కార్డుతో పాటు, నామిని ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రైతు స్వయంగా రావాలని వెల్లడించారు. అర్హులందరూ సంబంధిత క్లస్టర్లకు సంబంధించిన రైతు వేదికలలో ఏఈఓలకు నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు. ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుంచి 59 సం వత్సరాలు ఉన్న వారు మాత్రమే బీమాకు అర్హులని వివరించారు. అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భూపతి జయశంకర్ మరియుహెూమోమిన్ పేట వ్యవసాయ విస్తరణ అధికారి పెంటయ్య, ఎఇఓ మౌనిక, పాల్గొన్నారు.

## తాండూర్ డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ కుమార్

### –శుభాకాంక్షలు చెప్పిన డిపో సిబ్బంది



తాండూర్ జులై 25 ప్రజా జ్యోతి:– తాండూరు బస్ డిపో నూతన మేనేజర్ గా సురేష్ కుమార్ గురువారం రోజు బాధ్యతలు చేపట్టారు. తాండూర్ డిపో మేనేజర్ గా విధులు నిర్వహించిన సమతా రెడ్డి బదిలీపై వెళ్లడంతో ఆస్థానంలో హైదరాబాద్ లోని ఉప్పల్ వర్క్ షాప్ లో (జెడ్ డబ్లుయం) విభాగంలో అసిస్టెంట్ మేనేజర్ 1 గా విధులు నిర్వహించిన సురేష్ కుమార్ తాండూరు బస్ డిపో మేనేజర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సాధారణ బదిలీలో భాగంగా డిపో మేనేజర్ గా బదిలీ చేసినట్లు ఆయన చెప్పారు . దీంతో తాండూర్ బస్ డిపో డిఎం గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డిపో ఉద్యోగులు యంఎఫ్ సూపరిండెంట్ రవి, కండక్టర్లు డ్రైవర్లు మెకానికులు ఇతర సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు

## వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో 200 రోజులు ఉపాధి కల్పించాలి

- ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడానికి ప్రధాని మోదీ ప్రభుత్వం కుట్రలు
- గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు తీవ్ర ఇబ్బందులు
- తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్

–తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల మల్లేష్

పరిగి, జూలై 25 (ప్రజాజ్యోతి):
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200రోజులు పని కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల మల్లేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా( బికెఎంయు) వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐవైఎఫ్ అఖిలభారత యువజన సమాఖ్య జనరల్ బాడీ సమావేశం ఎం. వెంకటేష్ అధ్యక్షతన గురువారం పరిగిలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్ బాల మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడానికి ప్రధాని మోదీ ప్రభుత్వం అనేక కుట్రలు పన్నుతున్నారు అని ఆయన విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో అనేక మార్పులు తీసుకువచ్చి పథకాన్ని ఎత్తి వేయాలని ప్రయత్నాలు చేయడానికి వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. అదిలాబాద్ లాంటి జిల్లా మొదలుకొని అనేక జిల్లాలలో పని ప్రదేశాలలో ఫోటోలు తీసి రెండుసార్లు అప్లోడ్ చేయడం లాంటి నిబంధనలు తీసుకువచ్చి వ్యవసాయ కూలీలు పనిచేస్తున్నప్పుడు వారికి క్రమంగా సమయానికి వేతనాలు చెల్లించకపోవడం వల్ల వారికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని ఉండడానికి పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్




చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమన్, పరిగి డివిజన్ కార్యదర్శి పేరు పీర్ మహ్మద్, మండల కార్యదర్శి వెంకటేష్, చీమల బిచ్చన్న, రామచంద్రయ్య, జంగయ్య, చంద్రయ్య, యాదయ్య, రాములు, అబ్దుల్లా, రవి నాయక్, నర్సింలు, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ లను బీసి-డి నుంచి బీసీ-ఎ గ్రూప్‌కు మార్చాలి: ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్

మౌలాలి, జూలై 25, (ప్రజాజ్యోతి):
ముదిరాజ్ లనుబీసి-డి నుండి బీసీ-ఎ గ్రూప్ కు మార్చాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ మల్కాజిగిరి నియోజక వర్గం అధ్యక్షుడు ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్ కోరారు. గురువారం ఆయన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాసాని వీరేష్ ముదిరాజ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు తోట్ల సురేందర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాలలో స్థానిక ఎమ్మెల్యేలకు ఇదే విషయమై వినతిపత్రం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ముదిరాజ్



లను గ్రూప్ డి నుండి ఎ లోకి మారుస్తామని గత ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ముదిరాజ్ లకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ లను గ్రూప్ డి నుండి ఎ లోకి మార్పు విషయమై ఎమ్మెల్యే అసెంబ్లీలో గళం విప్పి ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో ముదిరాజ్ మహాసభ కమిటీ సభ్యులు టి.సుజాత ముదిరాజ్, వెంకన్న ముదిరాజ్, కె.చంద్రశేఖర్ ముదిరాజ్, చంద్రయ్య ముదిరాజ్,కొండయ్య ముదిరాజ్,దిలీప్ ముదిరాజ్, దినేష్ ముదిరాజ్, తారక్ సుధాకర్ ముదిరాజ్,బి. రాజేష్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి...

### మాజీ కార్పొరేటర్లతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

కూకట్ పల్లి, జులై 24 (ప్రజా జ్యోతి) :
కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆషాడ మాస బోనాల



పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ డివిజన్ లో గల భవానీ నగర్, లచ్చయ్య నగర్, అంబేద్కర్ నగర్, బాబు జగ్జీవన్ రామ్ నగర్, మారుతి నగర్, మూసాపేట్ విలేజ్, జనతా నగర్ ప్రాంతాల్లో వెలిసిన అమ్మవార్లను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబు రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సాంప్రదాయ బద్ధంగా ప్రతి ఏటా ఆషాఢ మాసంలో బోనాల పండుగ అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, అమ్మవార్ల కృపా కటాక్షంతో ప్రజలంతా సంతోషముతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్, తుకారాం, విష్ణు, రాజు, మల్లేష్, మనోజ్, అడివయ్య, కృష్ణ, జైరాజ్, అర్జున్, నరేష్ ,రవి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ ముట్టడి పిలుపు ఇచ్చిన బిజెపి యువ మోర్చా నాయకు లు ముందస్తు అరెస్ట్

కల్హేర్/ నారాయణఖేడ్ జూలై 25 (ప్రజా జ్యోతి)



ఖేడ్: బీజేపీ, బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టు నారాయణఖేడ్ పోలీసులు బీజేపీ, బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులకు అండగా బిజెపి యువ మోర్చా చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. దాంతో బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి రవికుమార్, అసెంబ్లీ కో కన్వీనర్, సాయి చందర్, దశరథ్, సతీష్ కుమార్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా వీరమల్ల కేశవరావు నియామకం...

### వద్దేపల్లి రాజేశ్వరరావును మర్యాదపూర్వక కలిసిన వీరమల్ల కేశవరావు...

కూకట్ పల్లి, జులై 25 (ప్రజా జ్యోతి) :
బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సీనియర్ నాయకులు వీరమల్ల కేశవరావు నియమితులయ్యారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావుని ఆయన నివాసంలో వీరమల్ల కేశవరావు మర్యాదపూర్వకంగా కలిశారు.



వద్దేపల్లి రాజేశ్వరరావు కేశవరావుని అభినందించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓబీసీల అభ్యున్నతికి పాటుపడుతూ పార్టీ యొక్క పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని వద్దేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు దానబోయిన నర్సింగరావు, దుర్గా ప్రసాద్ రావు, శంకర్ రెడ్డి, ఫణి కుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజా సంక్షేమ అబివృద్ధి బడ్జెట్

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య



**ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట జులై 25** ఇది అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజా సంక్షేమ అభివృద్ధి బడ్జెట్ అని తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశయాలకు అనుకూలమైన బడ్జెట్ గా దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ 2024 -25 వార్షిక బడ్జెట్ ను 2 ,91,159 కోట్లుగా అసెంబ్లీలో డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టి రైతులకు పేద ప్రజలకు పెద్దపీట వేసినట్లు ఆయన తెలిపారు. 6 గ్యారంటీలకు డోకా లేకుండా పఫండ్ కేటాయించారని వాస్తవాలకు తగ్గట్టు పద్దు ఉందని, సాగునీటి నీటిపారుల శాఖకు 26 వేల కోట్లు సంక్షేమానికి 40 వేల కోట్లు కేటాయించడం పట్ల ఆయన హార్షం వ్యక్తం చేశారు. 72,659 కోట్లను వ్యవసాయ రంగానికి కేటాయించారని అలాగే ఇందిరమ్మ ఇళ్లపై కూడా రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసిందని ముఖ్యంగా ఇందిరమ్మ మహిళ పథకం ద్వారా పేదలకు 5 లక్షల సహాయం ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు ఇవ్వనున్నట్లు ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు బడ్జెట్లో కేటాయించారని అన్నారు. భూమిలేని రైతు కూలీలకు మార్పు తీసుకురావడానికి ఏడాదికి 12 ఆర్థిక సాయం అందిస్తామన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబుకు పొన్నం ప్రభాకర్కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డికి ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయి ,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, గుర్రపు రాములు,గొల్లకురుమ యాదవ సంఘాల మండల అధ్యక్షులు మెండే శ్రీనివాస్ యాదవ్,సద్ది పద్మారెడ్డి గుర్రపు రాములు, గంట రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో వాల్టా చట్టం ఉల్టా పల్టా

- ఇష్టం వచ్చినట్లు చెట్ల నరుకుతున్న స్థానికులు
- పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేసిన స్థానికులు




**ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట జులై 25** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఇష్టం వచ్చినట్లు చెట్లను నరుకుతూ వాల్టా చట్టాన్ని ఉల్టా పల్టా చేయడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఎల్లారెడ్డిపేట ఐఓబి బ్యాంక్ పక్కన ఓ వ్యక్తి వేప చెట్టును నరికి వేశాడు. ఒకవైపు పర్యావరణ కాలుష్య నివారణకై ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ఇంటింటా మొక్కలు నాటండి పర్యావరణ కాలుష్యాన్ని కాపాడండి అనే నినాదంతో మొక్కలు నాటుతుంటే మరోవైపు కొంతమంది అనవసరంగా వారికి ఎలాంటి అడ్డు అదుపు లేకుండా ఎవరేం చేస్తారో చూస్తాం అన్నట్లుగా చెట్లను బొత్తిలోకి నరికేస్తూ వాల్టా చట్టాన్ని ఉల్టా పల్టా చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ను వివరణ కోరగా ఎవరైతే చెట్లను నరుకుతారో వారికి కచ్చితంగా జరిమానా విధిస్తామని తెలిపారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యను అందించాలి

- విద్యార్థులకు బోధిస్తున్న అంశాలపై ఆరా
- పాటశాలలోని వంటశాల, స్టోర్ సందర్శన
- కస్సుర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**జగిత్యాల ప్రతినిధి : జులై 25 ( ప్రజాజ్యోతి ) :** సారంగాపూర్ మండలంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. ఈ సందర్భగా 8,9, 10,తరగతుల విద్యార్థులకు ఇంగ్లీషు , బైలజీ, భౌతిక శాస్త్రం. విద్యార్థులకు గణితం, సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయురాలిని ఆదేశించారు. ఇప్పటినుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సిలబస్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులను అడిగి పాటలు సరిగ్గా చెబుతున్నారు లేదా అని తెలుసుకున్నారు. ఈసారి ఇంటర్మీడియట్ విద్యార్థులు జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెరగాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. శుభ్రమైన తాగునీరు కూడా అందించాలని తెలిపారు. పాటశాల ఆవరణలోని , పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోనీ, చేయాలని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయురాల, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకుని హాజరు పట్టిక మరియు సాధారణ సెలవు రిజిస్టర్ లను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో, ఆర్డిఓ మధు సుదన్, సంబంధిత జిల్లా అధికారులు, ప్రధానోపాధ్యాయురాలు , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే పెండింగ్ బిల్లులకు మోక్షం

- పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ



**జగిత్యాల ప్రతినిధి : జూలై 25 ( ప్రజాజ్యోతి ) :** గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న జీపీఎఫ్ మెడికల్ సరెండర్ లీవ్ బిల్లులన్నీ వచ్చే మాసంలో చెల్లింపులు జరుగుతాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శాసనసభలో హామీ ఇవ్వడం పట్ల పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యల్ల అమర్నాథ్ రెడ్డి బోయిని పెల్లి ఆనంద్ రావు ధన్యవాదలు తెలియజేశారు. పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత నమోదులో భాగంగా జగిత్యాల అర్బన్ మండలంలో ని ధరూర్ కాలనీ మోతే,ధరూర్, టి ఆర్ నగర్, హుస్నాబాద్, లింగంపేట్, గాంధీనగర్,కాజీపుర న్యూహై స్కూల్ పాఠశాలలో సభ్యత నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను వెంటనే చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్, అర్బన్ శాఖ అధ్యక్షులు బాసిత్, జిల్లా బాధ్యులు చందన, మండల బాధ్యులు శోభన,షఫీ,రమేష్, ప్రవీణ్, రాజేష్, శ్రీదేవి, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

- అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్



**సుల్తానాబాద్ జూలై 25 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలను నియంత్రించేందుకు, పరిశోధనలోనూ సాంకేతిక పరిజానంని ఉపయోగించాలి

- చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాల పై నిఘా ఉంచాలి
- హాఫ్ ఇయర్లీ క్రైమ్ మీటింగ్ సమావేశంలో జిల్లా ఎస్ పి అశోక్ కుమార్





**జగిత్యాల ప్రతినిధి : జులై 25 ( ప్రజాజ్యోతి ) :** జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో గురువారం రోజున ఈ సంవత్సరం గడిచిన 6 నెలలో అన్ని పోలీస్ స్టేషన్లు మరియు ఇతర కార్యాలయాల పనితీరుపై, నమోదైన కేసుల పై సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ.. గడిచిన ఆరు నెలల్లో పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును, కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న ఆరు నెలల్లో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డి ఎస్ పి లు, సి. ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐ లకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల భద్రత లక్ష్యంగా పనిచేసే చేయాలని మహిళలు చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన , ఎలాంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, %ూణూ% రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. నేర స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్ పి లు వినోద్ కుమార్ , భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, రంగా రెడ్డి , డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, సురేష్ , నిరంజన్ రెడ్డి, మరియు ఎస్.ఐ లు,డి సి ఆర్ బి , ఐటీ కోర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య కేంద్రాల ఏర్పాటు హర్షణీయం

- సీపీఎస్ రద్దు దిశగా అడుగులు వెయ్యాలి



**జగిత్యాల ప్రతినిధి : జులై 25 ( ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర 2024 -25 వార్షిక బడ్జెట్ ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క నైపుణ్య కేంద్రాల ఏర్పాటు మరియు ప్రపంచ స్థాయి పాఠశాల ల ప్రకటన చెయ్యడం హర్షణీయం అని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (%ూజూూజుఖ%)రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో 2324 కోట్ల తో అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ తో పాటు ఉద్యోగాలు పొందేవిధం గా 65 ఐ టి ఐ లను ఆధునికీకరణ చేయడమే కాకుండా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అత్యున్నత విధానాల అమలు చేయడం తో పాటు రాష్ట్రంలో ని ప్రతి యూనివర్సిటీ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు కొరకు 500 కోట్లు ప్రాతిపదించడం ప్రతి మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ పాఠశాల ఏర్పాటు చేస్తామని హామీ,విద్యార్థులు డ్రగ్స్ నుండి దూరం వుండేలా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్రంలో విద్య కు కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో వినియోగం లోకి వచ్చేలా చూడాలని తెలంగాణ రాష్ట్రములోని 3లక్షల 69 వేల ఉద్యోగ ఉపాధ్యాయులతో పాటు 2 లక్షల 87 వేల పెన్షనర్స్ కు సకాలంలో వేతనాలు ఇవ్వడం పాటు సకాలం లో డి ఏ లు మరియు మ్యానిఫెస్టోలో పొందుపరిచిన పాత పెన్షన్,పి ఆర్ సిఅమలు దిశలో ప్రజా పాలన ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గంగాధరి మహేష్,సర్వ సతీశ్,గొల్లపల్లి మహేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికై
## దోస్త్ ప్రత్యేక కౌన్సిలింగ్

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి దోస్త్ ప్రత్యేక కౌన్సిలింగ్ ను గురువారం నుండి చేపడుతున్నట్లు ఉన్నత విద్యా మండలి చైర్మన్ తెలియజేశారు. ఇందుకు గాను శాతవాహన విశ్వవిద్యాలయం లో పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలలో ఇంకా ఎవరైనా విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ పొందని వారు ఈ దోస్త్ ప్రత్యేక కౌన్సిలింగ్ ను వినియోగించుకోవాలని, ఈనెల 25 నుండి ఆగస్టు 2వ తేదీ వరకు రిజిస్ట్రేషన్, ఈనెల 27 నుండి ఆగస్టు 3 వరకు వెబ్ ఆప్షన్స్ మరియు ఆగస్టు 6న సీట్ల కేటాయింపు ఉంటుందని, ఆగస్టు 9 లోగా రిపోర్టు చేయాలని, డిగ్రీ మొదటి సంవత్సరం తరగతులు దోస్త్ షెడ్యూల్ ప్రకారం ఈనెల 15 వ తేదీ నుండి ప్రారంభించామని దోస్త్ కోఆర్డినేటర్ ప్రో. సుజాత సూరేపల్లి ఒక ప్రకటనలో తెలియచేశారు.

### తహసీల్దార్ కార్యాలయాన్ని
## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల ప్రతినిధి : జూలై 25 ( ప్రజాజ్యోతి ) :** బీర్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం రోజున జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సంబంధించిన , రికార్డ్స్ సరిగ్గా నమోదు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం ధరణి సమస్యలపై ఎమ్మార్వో ఆఫీస్ వచ్చే అన్ని ఫిర్యాదులను స్వతరమే పరిష్కరించాలని అన్నారు. అధికారులకు అందరు సమయపాలన పాటించాలని సూచించారు. ఆఫీస్ పరిసరాలు పరిశీలించి శుభ్రంగా ఉంచాలని ఎప్పటికప్పడు శానిటేషన్ చేయాలని చెప్పారు . కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సుధను , ఎమ్మార్వో మండల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి నిదర్శనం

- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి



**జగిత్యాల ప్రతినిధి : జూలై 25 ( ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి నిదర్శనమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయం కు ప్రాధాన్యత ఇవ్వడం, అలాగే వంటింటి భారం తగ్గించేందుకు సిలిండర్ లకు, ప్రతి ఇంటికి జీరో కరెంట్ కు నిధులు కేటాయించడంతో పాటు, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు కేటాయించిన నిధులతో మహిళా సంరక్షణ కు పెద్ద పీట వేశారని, విద్యకు ప్రాధాన్యత, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ ల సంక్షేమంకు కేటాయించిన నిధులతో సబ్బండ వర్గాల బడ్జెట్ నిలిచిందని అన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీరని నష్టం



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ఎస్సీ ,ఎస్టీ ఉపాధ్యాయులకు సంబందించిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ లను బ్యాక్ లాగ్ చేసి మరల ఆ పోస్ట్ లను ఎస్సీ ఎస్టీ లచే భర్తీ చేయాలనీ తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘము జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్ అన్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీ,ఎస్టీ ల యొక్క లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ లను ఓపెన్ కేటగిరి వారికి బాధలయించే విదంగా స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి జిల్లా అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి అన్ని జిల్లాల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ కు తూట్లు పొడుస్తున్నట్లు ఇట్టి విషయమై ఎస్సీ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేస్తున్నట్లు మీసాల మల్లిక్ తెలిపారు..

# మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

- సింగరేణి పెద్ద ఎత్తున మొక్కలు నాటడం అభినందనీయం - రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్




**గోదావరిఖని , జులై 25 (ప్రజాజ్యోతి)** మొక్కలతోనే పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని రామగుండం నగర పాలక మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. గురువారం రామగుండం ఏరియా -1 మేడిపల్లి ఓపన్ కాస్ట్ డంప్ యార్డు లో ఘనంగా వృక్షారోపన్ అభియాన్ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్, రామగుండం కార్పోరేషన్ కమిషనర్ శ్రీకాంత్, ఆర్.జి. 1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ , ఆర్జీ. 1 సింగరేణి సేవా అధ్యక్షు రాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ ముఖ్య అతితులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రామ గుండం మేయర్ మాట్ల డుతూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశానుసారం వృక్షారోపన్ అభియాన్ వన మహోత్సవం మొక్కలు నాటు కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యం పెంచిన వారమవుతామన్నారు. సింగరేణి యాజమాన్యం పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని పర్యవేక్షిస్తుందని అభినందించారు. సింగరేణి యాజమాన్యం ఇదే స్పూరిని కొనసాగించాలని కోరారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచి పర్యవరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఆర్జీ-1 జియం చింతల శ్రీనివాసు మాట్లడుతూ వృక్షారోపన్ అభియాన్/వన మహోత్సవం చాల గొప్ప కార్యక్రమం అని, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం అధిక ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటలని, నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలని తెలిపారు. మొక్కలను నాటడం వలన ఈ పచ్చదనం వలన 33 శాతం పర్యావరణ సమతుల్యత పెంచినవారమవుతామని తెలిపారు. విరివిగా మొక్కలు నాటటం వల్ల పర్యావరణం తో పాటు భూ మండలం కూడా రక్షించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.ఓ.ఐ నాయకులు పోనోగోటి శ్రీనివాస్, ఎస్.ఓ.టు జిఎం రాం మోహన్, ఏజీఎం పర్సనల్ సి.హెచ్ లక్ష్మి నారాయణ, ఏరియా సేఫ్టి అధికారి భైద్య, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ప్రాజెక్ట్ అధికారి చంద్ర శేఖర్, ఏజెంట్ చిలక శ్రీనివాస్, మల్లిఖార్జున్ యాదవ్, అభిలాష్, డిజీ.ఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, డి.వై.ఎస్.సి వరప్రసాద్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు చేపట్టండి -ప్రజల ప్రాణాలు కాపాడండి

సిపిఐ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ మండల కమిటీ

చర్ల ,జులై 25, ప్రజాజ్యోతి: చర్ల మండలంలో ఉన్న 26 పంచాయతీలలో వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టి వర్షాకాల సీజన్లో వచ్చే రోగాల నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి కొండ కౌశిక్ తెలిపారు. చర్ల మండలం గల్లి, గల్లి కి రోడ్డుమీద నీరు చేరి, బురద చేరి, రోడ్లు గ్రామాలు అధ్వానంగా ఉన్నాయి అని తెలిపారు . గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్లన దృష్టిలో ఉంచుకొని ప్రజలకు వచ్చే డెంగ్యూ ,మలేరియా, టైఫాయిడ్



,వైరల్ ఫీవర్, వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలో భాగంగా ప్రతి పంచాయతీలలో గ్రామ, గ్రామాన వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ,ప్రజలకు వైద్యాన్ని, మందులను, అందుబాటులో వుంచి, ప్రజల ప్రాణాలు కాపాడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో దోమలను పెరగకుండా నివారణ చర్యలను చేపట్టాలని అన్నారు. ఈ మధ్యకాలంలో డెంగ్యూ జ్వరాలతో మరణాలు సంభవిస్తున్నాయని అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, వ్యాధులనుండి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు చెన్నం మోహన్ రావు, మె హముదా, లక్ష్మీ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 10 వేలు విలువగల నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ

కల్లూరు జూలై 25(ప్రజా జ్యోతి): స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ.10 వేల విలువగల నోట్ పుస్తకాలు పెన్నులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పొదిలి పద్మ చేతుల మీదగా గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ప్రధానోపాధ్యాయులు వాసిరెడ్డి నాగ పద్మ అధ్యక్షత



వహించారు.రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నున్న కృష్ణయ్య సహకారంతో కీర్తిశేషులు అంజిరెడ్డి,కోటేశ్వరమ్మ, జ్ఞాపకార్థం వారి కుమారులు మారెళ్ళ శ్రీనివాస్ రెడ్డి,కైలాష్ రెడ్డి పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్ళు,ఎరైజర్స్,పఠనా సామాగ్రిని పదివేల రూపాయలతో కొనుగోలు చేసి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, దాతలు కల్పిస్తున్న సౌకర్యాలతో ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాము నాయక్,బి రాంబాబు, రమాదేవి,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిపిఎం కార్యకర్త భౌతిక గాయానికి ఘననివాళులు

పెనుబల్లి, జులై 25 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ నిర్మాణాధ్యక్షులు, పేద ప్రజల కోసం వ్యవసాయ కూలి పోరాటాలు నిర్వహించిన, పోరాటయోధుడు మహమ్మద్ బుధవారం రాత్రి మరణించారు. వారి మరణ వార్త తెలియగానే సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు



చలమాల విఠల్రావు మహమ్మద్ భౌతిక గాయం పై నున్న నాగేశ్వరావు చేతులమీదుగా ఎర్ర జెండా కప్పి, ఘనమైన నివాళులు అర్పించారు. నున్న నాగేశ్వరావు మహమ్మద్ సేవలను గుర్తు చేస్తూ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని, రజాకార్లతో ఎదురొడ్డి పోరాడిన, విప్లవ నిప్పు కనిక షేక్ మహమ్మద్, మహమ్మద్ తన జీవితం సిపిఎం పార్టీ కొరకు త్యాగం చేసిన త్యాగశీలి, లంకపల్లి గ్రామ కార్యదర్శిగా, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులుగా, వ్యవసాయ కూలీ పోరాటాలు లంకపల్లి ప్రాంతంలో నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషించారు. పోడు సాగుదారులకు అండగా నిలబడినటువంటి మహోన్నతమైన వ్యక్తి, తన జీవితం చివరకు సిపిఎం కోసమే, తన కుటుంబాన్ని ఎర్రజెండా నీడన రక్షణ కవచంగా పనిచేశాడని, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు అన్నారు. మహమ్మద్ కు విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరపతి రావు, సిపిఎం మండల నాయకులు గుడిమెట్ల బాబు, కండే సత్యం తదితరులు పాల్గొని మహమ్మద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, ధైర్యాన్ని తెలియజేశారు. మహమ్మద్ భౌతిక గాయానికి ఘనమైన నివాళులర్పించడం జరిగింది.

## క్యాన్సర్ చికిత్స కోసం 50 వేల ఆర్థిక సహాయం

సత్తుపల్లి జులై25 ప్రజా జ్యోతి ఆర్ సి: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల యందు గెస్ట్ ఫ్యాకల్టీ గా పనిచేస్తున్న జీ.మోహన్ రావు వారి సతీమణి పద్మ గత రెండు సంవత్సరాల నుండి ఆహారనాళంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది.వాళ్ళు నిరుపేదల కావడంతో చికిత్స కోసం ప్రిన్సిపల్ దేవాజ్యోతి తమ సిబ్బంది కలిసి 50 వేలు చందాలుగా వేసుకొని ఆమెకు చికిత్స నిమిత్తం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ చికిత్స నిమిత్తం డబ్బు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

- ఓ మహిళ తరపున పిటిషనర్ వద్ద నుండి రూ.20 వేలు డిమాండ్
- డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- ఎస్ఐని ఏసీబీ కోర్టుకు తరలించనున్న ఏసీబీ అధికారులు

పాల్వంచ, జులై 25, ప్రజాజ్యోతి : ప్రభుత్వ అధికారులు వారికి వచ్చే జీతం చాలదని బాధితుల వద్ద నుండి లంచం పేరుతో అడ్డగోలుగా దోచుకోవడం మనం ఎక్కడో ఒక దగ్గర చూస్తూనే ఉన్నాం. ఏసీబీ అధికారులు ప్రజలను ఎంత చైతన్యవంతం చేసినప్పటికీ అధికారులు మాత్రం లంచాలను తీసుకోవడం మాత్రం మరవడం లేదు. ఇదే తరహాలో పాల్వంచ పట్టణ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బాణాల రాము ఓ బాధితురాలి సిరపు శ్రావణి తరపున పిటిషనర్ లక్ష్మారెడ్డి వద్ద నుంచి రూ. 20 వేలు తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎస్పి వై. రమేష్ ఆధ్వర్యంలోని టీమ్ రెడ్ హ్యాండెడ్



గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ మాట్లాడుతూ..పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 286/24 సిరపు శ్రావణి ఫిర్యాదు మేరకు కోర్ట్ నుంచి ఆదేశాలు రావడం నమోదు చేసినట్టు తెలిపారు. ఆ కేసులో ముద్దాయిలుగా ఉన్న



ఐదుగురు వ్యక్తులు సిరపు శ్రావణిని బెదిరించడంతో మరలా పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఫిర్యాదులో ఉన్న 5 గురు వ్యక్తులను అరెస్ట్ చేసి ఛార్జ్ షీట్ ఫైల్ చేసేందుకు బాధితురాలి వద్ద నుంచి ఎస్ఐ బాణాల రాము రూ. 20 వేలు డిమాండ్ చేసినట్టు తెలిపారు. దింతో బాధితురాలు సిరపు శ్రావణి తరపున న్యాయవాది లక్ష్మారెడ్డి ఏసీబిని ఆశ్రయించగా లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎవరు లంచం ఇవ్వవద్దని, ఏ ఉద్యోగి అయినా లంచం 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఏసీబీకి ఫిర్యాదు చేస్తే బాధితుల పనులు ఏసీబీ చూసుకుంటుందన్నారు. బాధితుల వద్ద నుండి ఫిర్యాదులు రాగానే ఏసీబీ టీమ్ వెంటనే చర్యలు చేపడుతుందని బాధితుల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఐ బాణాల రామును ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబి టీమ్ శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం..

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం...

కార్మిక, సన్న చిన్న కారు రైతాంగ, ప్రజావ్యతిరేక, బడ్జెట్ ను వ్యతిరేకించండి.

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు: చలమాల విఠల్ రావు

పెనుబల్లి, జులై 25 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల కేంద్రంలోని వి.యం బంజర రింగ్ సెంటర్ నందు గురువారం సిపిఎం, సిఐటియు, పెనుబల్లి మండలం కమిటీ




సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. కేంద్రాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మిక రైతాంగ పేద ప్రజానీకం వ్యతిరేకమైన బడ్జెట్ ప్రతులను సూచికగా దగ్ధం చేయడం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ మంగళవారం నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి ఖమ్మం జిల్లాకు తీవ్రమైన నష్టం చేకూర్చిందని, తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు ఉన్నప్పటికీ బిజెపి ప్రభుత్వం తెలంగాణకి మొండిచేయి చూపిందని, సన్నా చిన్నకారు రైతాంగానికి ఎరువులు సబ్సిడీలు ఎత్తేసారని, రైతే దేశానికి వెన్నుముక అని చెప్పే పాలకులు ఆ రైతు నే మర్చిపోయారని, సత్తుపల్లి ప్రాంతంలో రైల్వే కొవ్వూరు లైన్ ను ప్రతిపాదన కనీసం ప్రస్తావం చేయలేదని, నిరుద్యోగులు గురించి పట్టించుకున్న నాథుడే లేదని, కార్మిక వర్గానికి పూర్తిస్థాయిలో బడ్జెట్ అన్యాయం చేసిందని, ఆ పెట్టుబడుదారులకు కార్పోరేషన్ భారతదేశ సిరిసంపదలను తాకట్టు పెడుతుందని, భారతదేశంలో ఉన్న 20 కుటుంబాలకే దేశ సంపదను మొత్తం కట్టబెట్టే పరిస్థితిలో నరేంద్ర మోడీ, అమిత్ షా, నిర్మల సీతారాం, వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిఐటియు నాయకులు మిద్దె స్వామి, నిమ్మల వీరయ్య, మల్లెలి నరసింహారావు, బజ్జూరు మురళీకృష్ణ, చింత చంటబ్బాయి, వత్సవాయి శ్రీనివాసరావు, దుర్గమ్మ, మరీదు వాసు, దర్గయ్య, బుర్రి సీతారాములు, బెజవాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి లో ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

కాంగ్రెస్ నేతలచే ర్యాలీ.

బస్టాండ్ సెంటర్ వద్ద కేక్ కటింగ్.

మహా అన్నదానం.

కారేపల్లి, జులై 25, ప్రజా జ్యోతి: వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను గురువారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కారేపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. స్థానిక వైయస్సార్ విగ్రహం వద్ద నుండి డిజె సౌండ్ తో మండల కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ వద్ద భారీ కేకును కట్ చేశారు ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే చేస్తున్న









కృషిని కొనియాడారు ప్రజా అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారం తో పాటు వివిధ అభివృద్ధి పనులను సమీక్షిస్తున్న తీరును ప్రశంసించారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నేతలు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రొట్టెలు పండ్లు, కస్తూరిబావిద్యాలయంలో పిల్లలకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని భారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మాజీ ఎంపీపీ బానోతు దేవులా నాయక్, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, గుగులోతు శ్రీను నాయక్, కడియాల సుధాకర్, పెదపోయిన ఉమా శంకర్, అడ్డగోడ ఐలయ్య, గుగులోతు భీముడు, మేదర వీర ప్రతాప్ టోనీ, మల్లెల నాగేశ్వరరావు, ధారావత్ వినోద్, హీరాలాల్, నాగళ్ళ జగన్, ఎండి యాకూబ్ అలీ, పోల గాని శీను, ఎండి అనీఫ్, తాజుద్దీన్, వాంకుడోత్ గోపాల్ నాయక్ ,మాజీ సింగరేణి సర్పంచ్ ఆదర్ల స్రవంతి, ఈసాల ఛాయాదేవి, కిలారి అప్పారావు,గుగులోత్ నాగవేణి, చెరుకూరి వెంకటేశ్వర్లు, సాయిని తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకమే బ్యాంకుల అభివృద్ధికి మూలం : జిఎం చంద్రశేఖర

ఖమ్మం జూలై 25 ప్రజా జ్యోతి బ్యాంకింగ్ రంగంలో రాణించాలంటే కస్టమర్లకు సరైన సమయంలో సహాయ సహకారాలు అందించాలని కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర అన్నారు. గురువారం కెనరా బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన రాష్ట్రంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత ఖమ్మం అత్యంత పెద్ద నగరం అని ఇక్కడ వ్యాపారులు కానీ కార్మికులు, కానీ రైతులు కానీ చాలా నమ్మకంతో బ్యాంకులకు వస్తా అన్నారు. తాను వారంలో ఒక రోజైనా ఈ బ్యాంకుకు వస్తానని ఇక్కడ సిబ్బంది ఖాతాదారులతో ఎంతో మెలకువగా ఉంటారని, ఖాతాదారులు సైతం ఈ బ్యాంకు తమ బ్యాంకు అనే విధంగా సిబ్బంది ప్రవర్తిస్తారు అన్నారు.






కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా మన బ్యాంకు పై నమ్మకంతో వచ్చిన ప్రతి కస్టమర్ మనకి దేవుడు లాంటి వారని, వారి మన్నలను మనం పొందిన నాడే బ్యాంకు పురోభివృద్ధికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు నేడు సమాజంలో అనేక రకాల బ్యాంకులు వస్తున్నాయని కొన్ని నిలతొక్కుకుంటే మరికొన్ని కనుమరుగవుతున్న సంగతి మనం చూస్తున్నామన్నారు. ఖమ్మం మెయిన్ బ్రాంచ్ నందు ఉద్యోగులు, సిబ్బంది నిత్యం కస్టమర్లకు తగు సహాయ సహకారాలు అందించడం వలన మాత్రమే 50 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు. ఏజీఎం మాధవి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో సిబ్బంది పనితీరు వారు ఖాతాదారులతో పెట్టుకునే సంబంధాలు బ్యాంకుల అభివృద్ధికి నిచ్చెనల పనిచేస్తాయి అన్నారు. కార్యక్రమంకు ముందు కొన్ని దశాబ్దాలుగా బ్యాంకులో ఖాతాను ప్రారంభించి నేటి వరకు ఎన్ని బ్యాంకులు వచ్చినప్పటికీ ఇదే బ్యాంకులో కొనసాగుతూ ఉన్న అనేక మందికి గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ సందర్భంగా సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ పడదయ్య హీరేమత్, సీనియర్ మేనేజర్లు రమ్య రెడ్డి జి నాగేశ్వరరావు విజయ చంద్ ఆర్ వెంకటేష్ మేనేజర్లు ఎర్రయ్య, బి రాజు, రామకృష్ణ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా రాష్ట్ర బడ్జెట్..

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అడపా అనిల్ చౌదరి..

తల్లాడ, జులై 26 (ప్రజా జ్యోతి న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని ఆ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ పట్ల గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ రంగానికి:72,659 కోట్ల రూపాయలను బడ్జెట్ లో ప్రవేశ పెట్టటం హర్షమీయమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్వయం కల్పిస్తూ బడ్జెట్ రూపకల్పన చేశారని గుర్తు చేశారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖకు భారీ నిధులు కేటాయించడంతో తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అధ్వానంగా అస్తవ్యస్తంగా గ్రామీణ రహదారులు

పట్టించుకోని పాలకులు.. ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు, విద్యార్థులు

ఎర్రుపాలెం, జులై 25, ప్రజాజ్యోతి: గత వారం రోజులుగా పడుతున్న వర్షాల వల్ల గ్రామీణ ప్రాంతాలలో మట్టి రోడ్లు అస్తవ్యస్తంగా మారిపోయాయి. జ్వరాలతో పల్లె ప్రజలు పట్టణ ఆసుపత్రికి పరిగెడుతున్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లె నాధుడు



కూడా లేదు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడచినా గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారడం లేదు. హామీలు ఇచ్చేందుకు వస్తున్న నేతలు సైతం రహదారులను చూసి ముక్కున వేలేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రతీ పల్లెకు రోడ్డు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పల్లె ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదు. మండలంలోని మీనవోలు గ్రామంలో హనుమాన్ మందిర్ వీధి సరైన సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజులుగా పడుతున్న వర్షాల వల్ల గుంతలమయంగా ఉన్న మట్టిరోడ్లపై బురదలో సాగిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. రోడ్లను బీటీగా మార్చడం అటుంచితే కనీసం గుంతల్లో మొరం వేసి చదును చేయడం లేదు. పట్టణాలతో సమానంగా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సింది పోయి, పల్లె ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలకు ఎన్నికలు వచ్చినప్పుడే గ్రామీణ ప్రాంత ప్రజలు గుర్తుకు వస్తారని మిగతా సమయాల్లో పల్లెల వైపు కన్నెత్తి చూడటం లేదని అందువల్లే అభివృద్ధికి పల్లెలు ఆమడ దూరంలో ఉన్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామీణ ప్రాంతాలకు పల్లె ప్రజల సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.



ముదిగొండ జూలై 25(ప్రజా జ్యోతి) మండల కేంద్రమైన ముదిగొండలో పడిశాల నాగేశ్వరావు మాదిగ ఆద్వర్యంలో మండల ఎమ్మార్పీఎస్ అత్యవసర సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల ఇన్చార్జిలు నూకల నాగేశ్వరావు మాదిగ, లంజపల్లి భద్రం మాదిగ పాల్గొని మాట్లాడారు. మండలంలో ఆయా గ్రామంలోని గ్రామ స్థాయి కమిటీలు త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల కమిటీను కూడా ఏర్పాటు చేసి జిల్లా నాయకత్వానికి పూర్తి వివరాలను ఈ పది రోజుల్లో పంపించాలన్నారు. మండల నాయుకులు యంద్రాతి నాగరాజు మాదిగ, రాయబారపు రాము మాదిగ, నారపొంగు కిరణ్ మాదిగ, రాయబారపు బేబీ రమేష్ మాదిగ, అడపా నాగేంద్రబాబు మాదిగ, నారపొంగు జానీ మాదిగ, కుక్కల నాగరాజు మాదిగ,గోపి శ్రీను మాదిగ, పడిశాల కరుణాకర్ మాదిగ రాయబారపు శ్రీకాంత్ మాదిగ, జొన్నలగడ్డ రవీంద్రబాబు మాదిగ, ఇసంపల్లి వెంకటేశ్వర్లు మాదిగ,ఈ సమావేశంలో పాల్గొన్నారు.బి



## ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ కాళేశ్వరం



**మొదటిపేజీ తరువాయి..**

రేపు కన్నెపల్లి, మేడిగడ్డ బారేజిని సందర్శిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత వారు బయలుదేరారు. అసెంబ్లీ నుంచి భారీ ర్యాలీగా ప్రత్యేక బస్సుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లారు. కాళేశ్వరం చేరుకుని మొదటగా రిజర్వాయర్ సందర్శించారు. శుక్రవారం 10 గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్, 11గంటలకు మేడిగడ్డ బ్యారేజీలను వారు సందర్శిస్తారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఈ పర్యటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కాళేశ్వరంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని గులాబీ నేతలు మండిపడుతున్నారు. ప్రాజెక్టు పగుళ్లు, ఇసుకలో కూరుకుపోతోందంటూ చేసే ప్రచారాలు మానుకోవాలని హితవు పలుకుతున్నారు. ప్రతినీటి బొట్టును ఒడిసిపెట్టాలన్న సంకల్పంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ లెవల్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని చెప్పారు. కన్నెపల్లి పంప్‌హౌస్, మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలించేందుకు బయల్దేరిన బీఆర్ఎస్ నేతల బృందం కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్‌ను పరిశీలించింది. కాళేశ్వరం ప్రాజెక్టు సాయంతో పంజాబ్‌ను తలదన్నేలా తెలంగాణ ధాన్యం పండించిందని కేటీఆర్ గుర్తుచేశారు. చిన్న పొరపాటును పట్టుకుని నానాయాగీ చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టును వృథా ప్రయత్నంగా చూపించే కుట్ర జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది 45 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని అధికారులు చెబుతున్నారని అన్నారు. కాబట్టి నీళ్లు వృథా పోకుండా వెంటనే రిజర్వాయర్లను నింపాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాకపోవడంతో కన్నెపల్లి పంప్‌హౌస్ దగ్గర 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు కిందకు వృథాగా పోతుందని ఇంజనీర్లు చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. పంపింగ్ చేసే అవకాశం ఉన్నా కూడా ప్రభుత్వం చేయడం లేదని.. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు ఎనిమిది నెలలుగా ప్రయత్నం జరుగుతుందని మండిపడ్డారు. రాజకీయ కక్షలు పెట్టుకుని రైతులను ఆగం చేయవద్దని సూచించారు. కాళేశ్వరం రిజర్వాయర్లు, పంప్‌హౌస్‌లను సందర్శిస్తున్నామని కేటీఆర్ అన్నారు. ఎండిపోతున్న పొలాలు, మండుతున్న రైతుల గుండెలను చూడ్డానికే వచ్చామని తెలిపారు. దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం రిజర్వాయర్‌లో 240 టీఎంసీల నీళ్లను నింపుకోవచ్చని తెలిపారు. అంటే 24 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.

## సుప్రీం ఆదేశాలతో నీట్ తుది ఫలితాల వెల్లడి

**మొదటిపేజీ తరువాయి..**

ఈ నేపథ్యంలో పరీక్ష తుది ఫలితాలను ఎన్‌టీఏ గురువారం విడుదల చేసింది. ఇందులో 4.2లక్షల మంది అభ్యర్థులు 5 మార్కులను కోల్పోయారు. దీంతో టాప్ ర్యాంక్ సాధించిన వారి సంఖ్య కూడా 61 నుంచి 17కు తగ్గింది. సవరించిన ఫలితాలను విద్యార్థులు ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఫిజిక్స్ విభాగంలోని అటామిక్ థియరీకి సంబంధించిన 29వ ప్రశ్నకు రెండు సమాధానాలు ఉన్నాయని, వాటిలో దేన్ని ఎంపిక



చేసినా... మార్కులిచ్చారని ఆరోపిస్తూ ఓ అభ్యర్థి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. ముగ్గురు నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసి, నివేదిక అందించాలని ఐఐటీ-దిల్లీని ఆదేశించింది. ఈ క్రమంలోనే సంబంధిత ప్రశ్నకు ఒక సమాధానమే ఉందని, రెండు లేవని... ఆప్షన్ 4 ఒక్కటే సమాధానమని నిపుణుల కమిటీ కోర్టుకు విన్నవించింది. దాంతో ఆప్షన్ 4ను ఎంచుకున్న అభ్యర్థులకే మార్కులు ఇవ్వాలంటూ ధర్మాసనం పరీక్ష నిర్వాహకులను ఆదేశించింది. ఫలితంగా మరోసారి రివైజ్డ్ ర్యాంకులను విడుదల చేయడం అనివార్యంగా మారింది. తాజాగా ఎన్‌టీఏ తుది ఫలితాలను వెల్లడించగా.. సుమారు 4.2లక్షల మంది అభ్యర్థులు 5 మార్కులు కోల్పోయారు. దీంతో మెరిట్ లిస్ట్ మారింది. అంతేకాదు.. 720కి 720 స్కోరు సాధించిన 61 మందిలో ఈ ప్రశ్నకు మార్కులు పొందిన వారు 44 మంది ఉన్నారు. వారి స్కోరు కూడా మారడంతో టాప్ ర్యాంకర్ల జాబితా 17కు తగ్గింది.

## అటవీ సంపదను పునరుద్ధరించుకోవాలి

### ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి

నిజామాబాద్,జూలై25: రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. కామారెడ్డి జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వం మొక్కలు పెంచే వన సంరక్షణ పథకాన్ని అమలు చేస్తోంది. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసేలా చూస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపుగా నాలుగు కోట్ల మొక్కలు నాటారు. ఈసారి వ ర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే హరితయజ్ఞంలో భాగస్వాము లైతే హరిత సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. గత హరితహారంలో మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిస్తున్నందున నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చాయి.



## భారతదేశపు ప్రీమియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ కాన్ఫరెన్స్

### – ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు

### – అపోలో హాస్పిటల్స్ కార్డియాలజీ, క్లినికల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ కుమార్

శేరిలింగంపల్లి,జూలై 25 (ప్రజాజ్యోతి): గుండె సమస్యలపై అవగాహన కోసం భారతదేశపు ప్రీమియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ కాన్ఫరెన్స్ ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు అపోలో హాస్పిటల్స్ కార్డియాలజీ, క్లినికల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ వివరాలు వెల్లడించేందుకు హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపోలో హాస్పిటల్స్, కార్డియోవాస్కులర్ రీసెర్చ్ ఫౌండేషన్, (సీఆర్ఎఫ్) యూఎస్ఏతో కలిసి ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ ఈ మూడు రోజులు 'టీసీటీ ఇండియా 2024' భారతదేశపు ప్రీమియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ కాన్ఫరెన్స్ ను హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించనుందని చెప్పారు. దేశ, విదేశాల నుంచి కార్డియాలజిస్టులు, కార్డియోథొరాసిక్ సర్జన్లతో కూడిన 1200 మంది ప్రతినిధులు హాజరుకానున్నారన్నారు. భారతదేశం నుంచి 100 మంది, విదేశాల నుంచి 30 మంది అధ్యాపకులు ఇంటర్వెన్షనల్ కార్డియాలజీలో తాజా పురోగతులు ప్రతినిధులకు తెలియజేయనున్నారని తెలిపారు. ఇది అతిపెద్ద ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టుల సదస్సు అన్నారు. దీనికి దేశ,విదేశాల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. గుండె సంబంధిత సమస్యలను ఎదుర్కొనేందుకు ఇంతవరకు అవసరమైన కార్డియాక్ సర్జరీకి అనేక ప్రత్యేక పద్ధతులు కలవన్నారు. ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రోగిని గాయం,అనారోగ్యం, మరణాల నుంచి కాపాడుతుందని తెలిపారు. అలాంటి అనేక కొత్త పద్ధతులను ఈ సమావేశంలో ప్రదర్శించనున్నామని చెప్పారు. నిపుణులను ఒకచోట చేర్చే వేదిక ఇదన్నారు. ఈ వేదిక ద్వారా ప్రతినిధులు జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. రోగులు త్వరగా కోలుకోవడానికి, అందరికి అందుబాటులో ఉండే తాజా పద్ధతులపై ప్రతినిధులకు అవగాహన కల్పించనున్నామని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో హేమోడైనమిక్స్, ఇంట్రాకోరోనరీ ఇమేజింగ్, కాల్షియం మేనేజ్‌మెంట్, టీఏవీఆర్, ఇతర కొత్త ఆవిష్కరణలు వంటి వివిధ ఇంటర్వెన్షనల్ టెక్నిక్‌లలో సెషన్‌లు ఉంటాయి.

ఈ ఈవెంట్‌కు కొలంబియా వాల్వ్ సెంటర్ కొలంబియా యూనివర్సిటీ మెడికల్ సెంటర్ యూఎస్ఏ కో-డైరెక్టర్, ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ అధ్యాపకులు డాక్టర్ సుశీల్ కుమార్ కొడాలి,కొలంబియా యూనివర్సిటీ మెడికల్ సెంటర్, న్యూయార్క్ - లియోన్, కార్డియోవాస్కులర్ రీసెర్చ్ ఫౌండేషన్ న్యూయార్క్-ప్రెస్బిటేరియన్, కొలంబియా యూనివర్సిటీ మెడికల్ సెంటర్, న్యూయార్క్ ప్రెసిడెంట్, సీఈవో డాక్టర్ జువాన్ గ్రెనడా,




ప్రెస్బిటేరియన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అజయ్ జే కీర్తనే, కార్డియోవాస్కులర్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, కొలంబియా యూనివర్సిటీ మెడికల్ సెంటర్, న్యూయార్క్-ప్రెస్బిటేరియన్ హాస్పిటల్ డాక్టర్ మార్టిన్ బీ అపోలో హాస్పిటల్స్,జూబ్లీ హిల్స్ సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం గోకుల్ రెడ్డి,నార్త్ షోర్ హాస్పిటల్,ఎన్ఎస్డబ్ల్యు, ఆస్ట్రేలియా డాక్టర్ రవినయ్ భిండి,డాక్టర్ జీజా ఫోంటాస్ తదితరులు పాల్గొననున్నారు.

## పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ

- ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు కృష్ణా బేసిన్ లో పోటెత్తిన వరద
- ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు పూర్తి సామర్థ్యంతో నిండుకుండలా మారిన ప్రాజెక్టులు
- గేట్లు ఎత్తి దిగువ ప్రాంతానికి భారీ స్థాయిలో క్యూసెక్కుల నీటి విడుదల
- జూరాల ప్రాజెక్టు కు లక్ష పైగా క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది
- దీంతో దిగువ ప్రాజెక్ట్ శ్రీశైలం డ్యాంకి 1,92 వేల,306 క్యూసెక్కుల వరుద విడుదల
- బీర బీరమంటూ కృష్ణమ్మ పరవళ్ళు శ్రీశైలం ప్రాజెక్టులో కొనసాగుతున్న వరద
- కృష్ణ బేసిన్ లో జలకల సంతరించుకుంది

నాగర్ కర్నూల్ జులై 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఎగువ ప్రాంతం కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ఆల్మట్టి డ్యామ్ కు వరద నీళ్లు చేరడం ద్వారా కృష్ణా నదికి వరద ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతుంది. దీంతో గురువారం ఆల్మట్టి ప్రాజెక్టుకు భారీ స్థాయిలో రెండు లక్షల వరద ఇన్ఫ్లో ద్వారా నీళ్లు వచ్చి చేరుతుంది ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 123



టీఎంసీలు కాగా ప్రస్తుతం 90 టీఎంసీ నీళ్లు నిలువగా ఉన్నాయి. ఆల్మట్టి డ్యాంకు కు రెండు లక్షల వరద కొనసాగుతుండగా దిగువ ప్రాంతమైన, నారాయణపూర్ డ్యాం పూర్తిస్థాయి 33 టీఎంసీలు కాగా ప్రస్తుతం 31 టీఎంసీలు పైగా నీరు నిల్వ ఉన్నాయి ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల భారీ స్థాయిలో ఇన్ఫ్లో కొనసాగుతుండగా దిగువ ప్రాంతమైన, జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7..5042 పైగా టీఎంసీలు నిల్వ ఉన్నాయి. ఇన్ఫ్లో లక్ష క్యూసెక్కుల కొనసాగుతుంది . దీంతో జూరాల ప్రాజెక్టు ఫుల్ ట్యాంక్ లెవల్లో నిండుకుండలా మారింది జూరాల ప్రాజెక్టుకి గురువారం లక్ష, క్యూసెక్కుల పైగా నీరు వరద వచ్చి చేరడం ద్వారా జూరాల లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుండగా జూరాల పూర్తిస్థాయి సామర్థ్యం 318. 516 మీటర్లుగా ఉండగా ప్రస్తుతం 317. 12 మీటర్లుగా ఉన్నాయి. అదనంగా భారీ స్థాయిలో క్యూసెక్కుల నీళ్లు వరద ప్రవాహం కొనసాగుతుండగా గురువారం జూరాల ప్రాజెక్టు 42 గేట్లు ఎత్తివేసి దిగువ ప్రాంతమైన శ్రీశైలం ప్రాజెక్టు కి వదులుతున్నారు ప్రస్తుతం శ్రీశైలం డాంకీ 1,92,000306 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లో వదలడంతో కృష్ణమ్మ బీర బీర మంటూ సంగమేశ్వరం వద్ద పరవళ్లు తొక్కుతూ, కృష్ణా బేసిన్ నిండుకుండలా మారింది. శ్రీశైలం ప్రాజెక్ట్ ఎత్తు 884 అడుగులు కాగా ప్రస్తుతం 852 అడుగులకు నీళ్లు చేరుకున్నాయి. శ్రీశైలం పూర్తిస్థాయి సామర్థ్యం 215 టీఎంసీలు కాగా గురువారం 85



టిఎంసిల నీళ్లు నిల్వ ఉన్నాయి. కృష్ణా నదికి పూర్తిస్థాయిలో వరద వస్తున్న నేపథ్యంలో కృష్ణా బేసిన్ బ్యాక్ వాటర్ తో పాటు కొల్లాపూర్ సోమశిల వద్ద కృష్ణమ్మ విలయతాండవం చేస్తూ కృష్ణా బేసిన్లో జలకళ సంతరించుకుంది.

ఇదిలా ఉండగా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు నారాయణపూర్ నుంచి లక్ష క్యూసెక్కుల వరద నీళ్లు వదులు తున్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలోని అన్ని ప్రాజెక్టులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నిండుకుండలా మారాయి. శ్రీశైలం ప్రాజెక్టు ఎడమకుడి కాలువల్లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. మూడు నాలుగు రోజులపాటు వరద కొనసాగ నున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. కాగా పూర్తిస్థాయి నీటిమట్టం అనంతరం దిగువ ప్రాజెక్టులైన నాగార్జునసాగర్ కి వరద నీళ్లు వదలడం జరుగుతుందన్నారు. దీంతో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు అప్రమత్తం చేస్తున్నారు

## విభజన హామీలు నెరవేర్చండి

**మొదటిపేజీ తరువాయి..**

ఐఐఎం, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, తెలంగాణలోని మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హోదా, ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదాపై బడ్జెట్ లో ప్రస్తావనే లేదన్నారు. తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాల్లో తొమ్మిది జిల్లాల్లో వెనకబడని ప్రాంతాలు చాలా ఉన్నాయి.. వాటి అభివృద్ధికి నిధుల విషయంలో తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఈ లేఖలో తెలిపారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విడిపోయిన ఆంధ్రప్రదేశ్ కు నిధులు కేటాయించారు. అదే తెలంగాణకు తీరని అన్యాయం చేశారని కాంగ్రెస్ ఎంపీలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు నిధులు ఇవ్వడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.. కానీ తెలంగాణకు నిధులు ఇవ్వకపోవడం చాలా అన్యాయం అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించాలని, విభజన హామీలను నెరవేర్చాలని బడ్జెట్ కు ముందు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చాలా సార్లు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులను కలిశారు. అయినప్పటికీ కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన నిధులను కూడా కేటాయించలేదని కాంగ్రెస్ ఎంపీలు లేఖలో తెలిపారు. ప్రధాని మోదీ స్పందించి విభజన హామీలను నెరవేర్చాలని.. తెలంగాణకు నిధులు కేటాయించాలని లేఖలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు తెలిపారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యలేపై హైకోర్టులో విచారణ

**మొదటిపేజీ తరువాయి..**

కడియం శ్రీహరిలపై దాఖలు చేసిన పిటిషన్‌లపైనా విచారణ జరిగింది. స్పీకర్ నిర్ణయం తీసుకోక ముందే పిటిషనర్లు కోర్టుకు వచ్చారని ఏజీ తెలిపారు. స్పీకర్ ఇండిపెండెంట్ ట్రిబ్యునల్ అని.. కోర్టుల జోక్యం ఉండదన్నారు. గతంలో సుప్రీంకోర్టు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసిందని ఏజీ తెలిపారు. 3 నెలలైనా స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న వాదన సరైంది కాదన్నారు. వివాదం కోర్టులో ఉన్నందున స్పీకర్.. పిటిషన్లను పరిశీలించలేదని ఏజీ వివరించారు. స్పీకర్ కోర్టు నిర్ణయం కోసం వేచి చూస్తూ ఉండొచ్చన్నారు. తదుపరి విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది.




## అసెంబ్లీ 27కు వాయిదా

బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. అంతకుముందు డిప్యూటి సిఎం భట్టి దంపతులు ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఇక బ్జడెట్ సమావేశాలు ఆగస్టు 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ నెల 26, 28, 29, 30 తేదీల్లో సభకు సెలవు ప్రకటించారు. 27న బ్జడెట్‌పై చర్చ చేపట్టి, అదే రోజు ప్రభుత్వం సమాధానం ఇవ్వనుంది. 31న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరపనున్నారు. అదే రోజు పలు బిల్లులను సభ ముందుంచి ఆమోదించనున్నారు. ఆగస్టు 1, 2 తేదీల్లోనూ పలు బిల్లులను సభలో ప్రవేశపెట్టనున్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్దిష్ట విధానంలేదు



**మొదటిపేజీ తరువాయి..**

మాట్లాడారు. భారాస హయాంలో మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ఎగ్గొడతామని చెబుతోంది. మేం రైతులకిచ్చిన డబ్బును దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా రైతు శత్రు ప్రభుత్వమని తెలుస్తోంది. ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్, నీటి సరఫరా, గొర్రెల పంపిణీ లేదు. రైతు భరోసా గురించి ప్రస్తావనే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వృత్తి కార్మికులను వంచించింది. రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. ఇది పేదల, రైతు బడ్జెట్ కాదని అన్నారు. ప్రభుత్వానికి ఒక విదానమంటూ లేదన్నారు. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదన్నారు. రైతు భరోసాలో అనేక ఆంక్షలు పెడుతున్నట్టు చెప్పారు. ప్రజల గొంతు కోసింది ఈ ప్రభుత్వం. దళితబంధు పథకం ప్రస్తావనే లేదు. దళితులంటే ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇదేనా? గొర్రెల పెంపకం పథకానికి తూట్లు పొడిచారు. ఒత్తి పలకడం తప్ప భట్టి కొత్తగా చెప్పిందేమీ లేదు. రైతులను పొగిడినట్టే పొగిడి నిండా ముంచారు. బడ్జెట్ ఒట్టి డొల్ల. అన్ని వర్గాలను మోసం చేసింది. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదు. పేదల కోసం ఒక్క పాలసీ అయినా ప్రకటించారా? బడ్జెట్‌లో ఒక పద్దు.. పద్ధతి లేదు. బడ్జెట్‌పై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం అన్నారు. యాదవులు, మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇచ్చాం. ఈ ప్రభుత్వానికి పాలసీ లేదని అర్థమైంది. ఐటీ, పారిశ్రామిక పాలసీ ఏది? ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం ప్రకటించలేదు' అని కేసీఆర్ విమర్శించారు. ఈ బడ్జెట్‌ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. . రైతులను పొగిడినట్లే పొగిడి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. తాము ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మత్స్యకారులకు భరోసా లేదని గొర్రెల పంపిణీ పథకాన్ని పూర్తిగా మూసివేసినట్లు కనిపిస్తోందని అన్నారు. దళిత బంధు ప్రస్తావన లేదని తెలిపారు. ఒక్క కొత్త పథకం ప్రవేశపెట్టలేదని విమర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయ, పరిశ్రమల సంగతి ఏంటని ప్రశ్నించారు. రైతులను వృత్తికార్మికులను ప్రభుత్వం వంచించిందని మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ఆయారంగాల అభివృద్ధికి ఏం చర్యలు తీసుకుంటు న్నారో విధివిధానాలు లేవన్నారు. ఉన్న పథకాలను మూసివేస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. ఓడిన తర్వాత.. ప్రతిపక్ష నేత హోదాలో బ్జడెట్ సమావేశానికి హాజరైన కేసీఆర్.. మీడియా కేవలం రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడి.. తాను చెప్పాలనుకున్నది చెప్పి వెళ్లిపోయారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967